FOR ADS......
ఆకాంక్ష
CONTACT :
8333818121

# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక TGTEL/25/A1964

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష TGTEL/25/A1964 akankshanews.com తెలుగు సంచలన దిన పత్రిక

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :205 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 18 - మార్చి - 2026

## ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా... ఇప్పుడు మద్దత్వివండి!:



**వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు.**

**"రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా.**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు. మిగతా..2లో

## ఈ అమ్మాయిలు నిజం కాదు.. వారి ట్రాప్‌లో పడకండి: సజ్జనార్ హెచ్చరిక



హైదరాబాద్: 'మీరు ఒంటరిగా ఉంటున్నారా, ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని మాట్లాడుకోండి" అంటూ అమ్మాయిలు చెబుతున్నట్లుగా ఉన్న వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. యువత ఒంటరితనాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు హనీట్రాప్ చేస్తున్నారని, ఏఐ జనరేటెడ్ వీడియోల ద్వారా ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారని సూచించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా యువతకు సూచన చేశారు. "ఒంటరిగా ఉన్నారా? ఇంకెందుకు ఆలస్యం, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకోండి. అందమైన అమ్మాయిలు, ఆంటీలతో సరదాగా మాట్లాడండి. మీ రంగు, రూపంతో మాకు పనిలేదు" అంటూ సోషల్ మీడియాలో ఇబ్బడిముబ్బడిగా కనిపిస్తున్న ఈ యాడ్స్ వెనుక ఉన్నది తీయటి మాటలు కాదని, నిలువునా దోచేసే సైబర్ కేటుగాళ్ల ఉచ్చు అని పేర్కొన్నారు. ఈ వీడియోల్లో ఆకర్షణీయంగా కనిపిస్తున్న అమ్మాయిలు నిజం కాదని, అవన్నీ ఏఐ సాయంతో సృష్టించిన వీడియోలు అని తెలిపారు. మాయమాటలకు మిగతా..2లో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు



2

★ పార్టీ ఫిరాయింపులకు ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు.

★ ముఖ్యమంత్రి హార్వర్డ్ లో చాలా నేర్చుకున్నారని, ఆ ఖర్చును కూడా ప్రభుత్వమే భరించిందని ఎద్దేవా చేశారు.

హైదరాబాద్: దానం నాగేందర్ తమ పార్టీ టిక్కెట్‌పై ఎమ్మెల్యేగా గెలుపొంది, ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శాసనసభలో ఆయన పార్టీ ఫిరాయింపులపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ స్పీకర్ ఆయనకు

# మహిళలపై కేటీఆర్‌కు చిన్నచూపు: మంత్రి సీతక్క



- మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే..
- అసలు పదేళ్ల పాటు మంత్రిగా ఉండి మహిళల కోసం ఆయన ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.
- మహిళా సంఘాలపై రూ.3,000 కోట్ల భారం వేసి పోయిందని సీతక్క ఆరోపించారు.
- బీఆర్ఎస్ హయాంలో పావలా వడ్డీ పథకం కూడా సరిగ్గా ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై హేళన

హైదరాబాద్ : తెలంగాణ శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుపట్టారు. మహిళల పట్ల కేటీఆర్‌కు చిన్నచూపు ఉందని, బయటి మహిళలైనా లేదా సొంత కుటుంబ సభ్యులైనా సరే.. వారిని ఎదగనివ్వాలనే ఆలోచన ఆయనకు లేదని చురకలంటించారు. ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ గతంలో చేసిన సెటైర్లను, తప్పుడు ప్రచారాన్ని ఆమె ఈ సందర్భంగా ఎండగట్టారు. మిగతా..2లో

## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం... కేసీఆర్, కేటీఆర్ వస్తారా?

- తెలంగాణ శాసనమండలి వేదికగా డ్రగ్స్ వ్యవహారంపై ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో స్పందించారు.
- రాష్ట్రంలో గంజాయి, కొకైన్ విచ్చలవిడిగా దొరకడానికి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే కారణమని ఆయన ధ్వజమెత్తారు.



హైదరాబాద్: రాష్ట్రంలో బిస్కెట్లు, చాక్లెట్ల మాదిరి డ్రగ్స్ లభిస్తున్నాయని, కొందరు నాయకులు స్వయంగా డ్రగ్స్ వ్యాపారం చేయడం సిగ్గుచేటని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. డ్రగ్ టెస్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని... మరి ప్రతిపక్ష నేత కేసీఆర్, కేటీఆర్ ముందుకు వస్తారా అని ఆయన ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. "మీరు అంగీకరిస్తే రేపే ముహూర్తం పెడదాం, ముఖ్యమంత్రిని ఒప్పించే బాధ్యత నాది" అని సవాల్ చేశారు. ప్రజాప్రతినిధులందరూ పరీక్షలు చేయించుకుని సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ తరపున బీ-ఫామ్స్ అందుకున్న వారందరినీ తాము టెస్టులకు తీసుకువస్తామని, అదే ధైర్యం ఉంటే బీఆర్ఎస్ కూడా వారి సభ్యులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా అని ప్రశ్నిస్తూ, డ్రగ్స్ మాటెత్తగానే బీఆర్ఎస్ నాయకుల పేర్లే ఎందుకు బయటకు వస్తున్నాయని నిలదీశారు. పదేళ్లలో రాష్ట్రంలో మాదకద్రవ్యాల సరఫరా విచ్చలవిడిగా జరిగిందని పేర్కొన్నారు. మిగతా..2లో

## నా గౌరవానికి భంగం కలిగితే తప్పకుండా
# ఒక నిర్ణయం తీసుకుంటా...

- పార్టీని వదిలిపెట్టాల్సిన పరిస్థితి వస్తే అందుకు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణం...
- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టీ . జీవన్ రెడ్డి ఆవేదన...



జగిత్యాల//మార్చి17(ఆకాంక్ష ) : కాంగ్రెస్ పార్టీని వీడాల్సిన పరిస్థితి ఏర్పడటం తనకు ఎంతో బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టీ . జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజులుగా తాను కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పబోతున్నారన్న వార్తలపై స్పందిస్తూ ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న అనుబంధాన్ని ఒక్కసారిగా తెంపుకోవడం చిన్న విషయం కాదని ఆయన అన్నారు.తాను కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలకు పైగా సేవలు అందించానని, ఈ పార్టీతో తనకు ఉన్న అనుబంధం ఎంతో గాఢమైందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. అయితే పార్టీ లోపల తనకు సరైన గౌరవం లభించకపోతే తాను ఒక నిర్ణయం తీసుకునే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఎంతో బాధ, అవమానం ఎదురైనప్పుడే ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.ఇటీవలి కాలంలో తనపై జరుగుతున్న పరిణామాలు తనను తీవ్రంగా కలచివేస్తున్నాయని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తాను చేసే ప్రయత్నాలు అన్నీ చేసినప్పటికీ కొందరు మళ్లీ తనపైనే విమర్శలు చేస్తూ శ్రీరంగనీతులు చెప్పడం బాధాకరమని వ్యాఖ్యానించారు. తన బాధ తనకే తెలుసని, తన గౌరవానికి భంగం కలిగితే తప్పకుండా ఒక నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుతం తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని స్పష్టం చేసిన జీవన్ రెడ్డి, అయితే తాను పార్టీని వదిలిపెట్టాల్సిన పరిస్థితి వస్తే అందుకు జగిత్యాల ఎమ్మెల్యే ఐతీ. సంజయ్ కుమార్ కారణమవుతారని ఆరోపించారు. సంజయ్ కుమార్‌ను ఎవరు ప్రోత్సహిస్తున్నారో తనకు అర్థం కావడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలో నెలకొన్న మిగతా..2లో

## ఇరాన్ యుద్ధం.. భారత్ జోక్యం చేసుకుంటే పరిస్థితులు
# సద్దుమణుగుతాయి

**అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు.**



ఢిల్లి : అమెరికా, ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడంలో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంలో తన అధికారిక పర్యటన (మార్చి 4 నుంచి 7) ముగించుకుని తిరిగి వెళ్లిన అలెగ్జాండర్ స్టబ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. మధ్యప్రాచ్యంలో 18 రోజుల సంఘర్షణ ప్రపంచ విపత్తుగా మారకుండా నిరోధించడం కోసం భారత్ తన ప్రత్యేక స్థానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు అమెరికా, ఇరాన్ మధ్య శాంతి మధ్యవర్తిత్వం చేయడంలో భారతదేశం సహాయపడగలదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభిప్రాయపడ్డారు. 'మనందరికీ మిగతా..2లో

## జగన్ చేయగలిగింది బాబు ఎందుకు చేయలేకపోతున్నాడనే చర్చ



2

★ వైసీపీకి 'గుండె ధైర్యం' అనేది ఒక ట్రేడ్ మార్క్ అని... విలువలు, విశ్వసనీయతే పార్టీకి పునాదులని ఆయన అన్నారు.

★ అధికారంలో ఉన్నప్పుడు కోవిడ్ వంటి కష్టాలు ఎదురైనా, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇచ్చిన మాట తప్పకుండా సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అమలు చేశామని

# కరీంనగర్ ఫైరింగ్ రేంజ్‌లో వివాదం..

**ప్రభుత్వ ఆయుధాలు ప్రైవేట్ వ్యక్తులు ఎలా వాడారు..? అధికారులపై ప్రశ్నల వర్షం...**

- సీపీ సతీమణి కాల్పులతో వృద్ధురాలికి బుల్లెట్ గాయం...?
- పోలీసుల శిక్షణ స్థలంలో ప్రైవేట్ వ్యక్తుల ఫైరింగ్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు...





కరీంనగర్//మార్చి 17(ఆకాంక్ష ) : కరీంనగర్ సమీపంలోని బోనాలపల్లె గ్రామం వద్ద ఉన్న పోలీసుల ఫైరింగ్ రేంజ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై వివాదం చెలరేగింది. ఈ ఘటనలో ఒక వృద్ధురాలికి బుల్లెట్ తగిలి గాయపడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా స్పందిస్తూ పోలీసు ఉన్నతాధికారులపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా సమీపంలోని బోనాలపల్లె గ్రామంలో పోలీసుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫైరింగ్ రేంజ్ ఉందని తెలిపారు. సాధారణంగా ఈ ఫైరింగ్ రేంజ్‌ను పోలీస్ సిబ్బంది తమ ఆయుధ వినియోగ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు, లక్ష్యాన్ని ఖచ్చితంగా చేధించే శిక్షణ కోసం ఉపయోగిస్తారని చెప్పారు. అయితే ఈ ఫైరింగ్ రేంజ్‌లో శిక్షణ పొందాల్సిన వారు పోలీసులు కాకుండా ఇతరులు కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపణల ప్రకారం, మిగతా..2లో

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా



2లో

- పప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు.

అమరావతి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా,

# సంపాదకీయం

## పోలవరం అక్రమాలపై కాగ్ చివాట్లు!

పోలవరం ప్రాజెక్టు అక్రమాలకు అడ్డాగా మారిందని చెబుతూ గత ప్రభుత్వ పనితీరును అద్దంలో చూపెట్టింది కాగ్. ఈ ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాలను, ప్రాజెక్ట్ జాప్యానికి గల కారణాలను, ఆర్థిక అంశాలను కాగ్ నివేదిక క్షుణ్ణంగా విశ్లేషించింది. మూర్ఖత్వం, మొండితనం, మోసకారి తనంతో ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ప్రాణప్రదమైన బహుళార్థ సాధక ప్రాజెక్టును బలితీసుకున్న విధానాన్ని, జగన్ ప్రభుత్వ చేతకానితనాన్ని కాగ్ కడిగి పారేసింది. పోలవరం ప్రాజెక్టులో అత్యంత వివాదాస్పద అంశం రివర్స్ టెండరింగ్. 2019లో అప్పటి ప్రభుత్వం పాత కాంట్రాక్టులను రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవడం వల్ల ఖజానాకు ఆశించిన స్థాయిలో భారీ పొదుపు జరగకపోగా, పనులలో తీవ్ర జాప్యం జరిగిందని కాగ్ అభిప్రాయపడింది. కొత్త కాంట్రాక్టర్లను నియమించే ప్రక్రియలో జరిగిన కాలయాపన వల్ల ప్రాజెక్ట్ అంచనా వ్యయం భారీగా పెరిగిందని పేర్కొంది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, అప్పర్‌లోయర్ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయకుండా వదిలేయడం వల్ల డయాఫ్రమ్ వాల్‌ను వరద నీటి ప్రవాహం దెబ్బతీసిందని కాగ్ తన నివేదికలో పేర్కొంది. దీనివల్ల ప్రభుత్వానికి వందల కోట్ల అదనపు భారం పడటమే కాకుండా, ప్రాజెక్ట్ నిర్మాణం కొన్ని ఏళ్లు వెనక్కి పోయిందని విశ్లేషించింది. నిధుల మళ్లింపు, అంచనాల పెంపు, పనుల్లో జాప్యం, నిబంధనల ప్రకారం ప్రాజెక్టు పనులకే వాడాల్సిన సొమ్మును పక్కదారి పట్టించడం వంటి వాటి వల్ల పనుల వేగం తగ్గిందని స్పష్టం చేసింది. రూ.400 కోట్లకు పైగా నిధులను ఇతర పథకాలకు వినియోగించారని పేర్కొన్నది. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయకపోవడం వల్ల వడ్డీ భారం, ముడిసరుకుల ధరలు పెరిగి ప్రాజెక్టు భారం పెరిగిందని, ముందస్తు ప్రణాళిక లేకుండా డిజైన్లను మార్చడం వల్ల ప్రజాధనం వృథా అయిందని, కాంట్రాక్టుల కేటాయింపులో పారదర్శకత లోపించిందని కాగ్ వేలెత్తి చూపింది. ముంపు బాధితులకు అందాల్సిన పునరావాస ప్యాకేజీ అమలులో తీవ్ర జాప్యం జరిగిందని చివాట్లు పెట్టింది. గైడ్ బండ్ నిర్మాణానికి ముందు పునాది స్థిరత్వాన్ని సరిగ్గా అంచనా వేయలేదని కాగ్ పేర్కొంది. నేల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే అది కుంగిపోయిందని, సెంట్రల్ వాటర్ కమిషన్ ఆమోదించిన డిజైన్ల ప్రకారం పనులు జరగలేదని, క్షేత్రస్థాయి పరిస్థితులకు తగ్గట్టుగా మార్పులు చేయడంలో వైఫల్యం చెందారని వెల్లడించింది. ముఖ్యంగా ఎడమ గైడ్ బండ్ వద్ద తలెత్తిన సమస్యలు ప్రాజెక్టు భద్రతపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించింది. గైడ్ బండ్ కుంగిపోవడం వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చడానికి అదనపు నిధులు వెచ్చించాల్సి రావడంపై కాగ్ అసహనం వ్యక్తం చేసింది. పర్యవేక్షణలో లోపాల వల్ల ప్రభుత్వ ఖజానాపై అనవసర భారం పడిందని స్పష్టం చేసింది. పోలవరం నిర్మాణంపై జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఏనాడూ అంకితభావం కనబరచలేదు. పోలవరం టెండర్ల రద్దును అత్యంత దుఃఖకరమైన విషయంగా లోక్‌సభలో కేంద్ర జలశక్తి మంత్రి అభివర్ణించారు. 2019 జూన్ నాటి అధికారిక నివేదిక ప్రకారం మొత్తం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో అప్పటికి 71.2శాతం పూర్తయ్యాయి. 2023 మే 31 నాటికి అవి 79.61శాతానికి చేరాయి. అంటే జగన్ హయాంలో 8.4శాతం పనులే జరిగాయి. నిర్వాసితులకు పునరావాస కల్పనలోనూ పురోగతి పెద్దగా లేదు. అనుకున్నట్టుగా పోలవరం పూర్తయితే 7.2 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వచ్చేది, 23.5 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరిగేది. ష్ట్ర8.5 లక్షల మంది దాహార్తి తీరేది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడటం ప్రభుత్వ బాధ్యత. కాగ్ సూచించిన విధంగా ఆడిట్ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులోనైనా పారదర్శకమైన విధానాలను అవలంబించాలి.

# రాజకీయాలు రాజేసిన 'యుద్ధజ్వాలలివి...'

బయటివారు ఇరాన్ నాయకత్వాన్ని మార్చడం అంత సులభం కాదని; అమెరికా, ఇజ్రాయెల్ సైన్యాలు ఆ దేశంలోకి ప్రవేశించినా ఇరాన్‌ను నియంత్రించడం కష్టమేనని మాజీ దౌత్యవేత్త రాకేశ్ సూద్ అభిప్రాయపడ్డారు. రాజకీయ కారణాలవల్లే ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యయం పెరుగుతోందని, అమెరికా ఒత్తిడితో యూరప్ కూడా ఖర్చు పెంచాల్సి వస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అఫ్గానిస్థాన్, నేపాల్, ఫ్రాన్స్‌లలో దౌత్యవేత్తగా పనిచేసిన రాకేశ్ సూద్- ఐరాసలో భారత పర్మనెంట్ మిషన్ మొదటి కార్యదర్శిగానూ సేవలందించారు. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై భారత ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరించారు. విదేశీ వ్యవహారాలు, ఆర్థిక దౌత్యం, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల్లో నిపుణుడిగా గుర్తింపుపొందిన సూద్‌తో 'ఈనాడు' ప్రత్యేక ప్రతినిధి ఎం.ఎల్.నరసింహారెడ్డి ఇంటర్వ్యూ... ప్రపంచ దేశాల సైనిక వ్యయం 2024లో 2.7 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. 2035 నాటికి అది 4.7 లక్షల కోట్ల డాలర్లు కావచ్చు అంటున్నారు. దీనికి కారణమేంటి? దీనికి రెండు కారణాలున్నాయి. ఒకటి... పశ్చిమాసియా, ఉక్రెయిన్ యుద్ధాలు. రెండోది... రక్షణ బడ్జెట్లను పెంచమని తమ భాగస్వామ్య దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెచ్చిన ఒత్తిడి. గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ దాడులు చేయడం, ఇప్పుడు ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ దేశాలూ అదేపని చేస్తున్నాయి. చైనా తన సైన్యాన్ని ఆధునికీకరించింది. బీజింగ్‌కు పలు దేశాలతో సముద్రంలోనూ, భౌగోళికంగానూ వివాదాలున్నాయి. చైనా దూకుడును నిలువరించడానికి ఆయా దేశాలు తమ రక్షణ బడ్జెట్‌లను పెంచాయి. లాటిన్ అమెరికాలోనూ పరిస్థితులు ఉద్రిక్తంగానే ఉన్నాయి. పశ్చిమార్ధ గోళాన్ని తమ ప్రాధాన్య ప్రాంతంగా ట్రంప్ ప్రకటించారు. ఇదీ మిలటరీ ఖర్చులు పెరగడానికి కారణం కావచ్చు. దక్షిణాఫ్రికా, సోమాలియా, ఇథియోపియా, లిబియా, నైజీరియా, కాంగో తదితర దేశాల్లోనూ పరిస్థితులు బాగలేవు. సాయుధ ఘర్షణలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో రక్షణ బడ్జెట్లు అనివార్యంగా పెరుగుతున్నాయి. మరోవైపు... సైన్యంలో ఏఐ వినియోగం గురించి మాట్లాడుతున్నారు. నిఘాకు, సమాచారాన్ని పక్కాగా సేకరించడానికి అంతరిక్ష ఆధారిత సాంకేతికతను వినియోగిస్తున్నారు. వీటితోపాటు ముందస్తు హెచ్చరికలు, క్షిపణి రక్షణ వ్యవస్థలపైనా ప్రభుత్వాలు ఎక్కువగా ఖర్చు చేస్తున్నాయి. మొత్తానికి ప్రపంచంలో ఘర్షణలు పెరగడం, మిలటరీ వ్యవస్థల్లో ఆధునిక సాంకేతికతల వాడకం వల్ల వ్యయం విపరీతమవుతోంది.

### సైనిక వ్యయాలు పెరగడం వల్ల అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు ఇంకా అధికమవుతాయా?

యుద్ధాలూ సాయుధ ఘర్షణలకు ప్రధాన కారణం రాజకీయాలు. కొన్ని దేశాలు గత వైభవాల గురించి ఆలోచించడమూ సమస్యాత్మకమవుతోంది. రష్యా అలాగే చెబుతూ, ఉక్రెయిన్ తమ సాంస్కృతిక వారసత్వంలో భాగమని వాదిస్తోంది. ప్రపంచీకరణ, వలసల వల్ల తమ వైభవం దెబ్బతిందని అమెరికా భావిస్తోంది. ఇరాన్ కూడా తమ సొంత వైభవం గురించి మాట్లాడుతోంది. రాజకీయ కారణాలతో ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నప్పుడు, చారిత్రక అంశాలను తమకు అనుకూలంగా మలుచుకుని రాజకీయంగా లాభం పొందడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీంతో పక్కదేశాలతో



వివాదాలు, సైనిక వ్యయాలు ఎక్కువైపోతున్నాయి.

అణ్వాయుధాల తయారీకి ఇరాన్ ఇంకా ఎంత దూరంలో ఉంది?

ఆ సత్తాను సాధించడానికి ఇరాన్‌కు చాలాకాలమే పట్టొచ్చు. దీనికి ప్రధాన కారణం ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ అణ్వాయుధాలు న్యాయబద్ధమైనవి కావని, ఇస్లామిక్ సూత్రాలకు అవి వ్యతిరేకమని గతంలో ఫత్వా జారీ చేయడమే. ఇప్పుడు కొత్త నాయకత్వం దానిపై ఎలాంటి స్పష్టతా ఇవ్వలేదు. దీంతోపాటు నిరుడు 'పన్నెండు రోజుల యుద్ధం'లో ఇరాన్ అణు సదుపాయాలను అమెరికా, ఇజ్రాయెల్ ధ్వంసం చేశాయి. ఆ దేశ శాస్త్రవేత్తలు పలువురు హత్యకు గురయ్యారు. ఇరాన్ దగ్గర శుద్ధి చేసిన 400 కేజీల యురేనియం ఉన్నట్లు వార్తలు వస్తున్నా... అదెక్కడ ఉందో ఎవరికీ తెలియదు. దాన్ని అణ్వాయుధంగా మార్చడానికి కొన్ని నెలలు పడుతుంది. సాధారణ పరిస్థితుల్లో ఇరాన్‌పై ఆంక్షలు లేకపోతే రాజకీయంగా నిర్ణయం తీసుకుని, అవసరమైన వనరులను సమీకరించుకుని, శాస్త్రవేత్తలకు లక్ష్యం నిర్దేశిస్తే- ఇదంతా పూర్తికావడానికి నాలుగు నుంచి ఆరునెలల సమయం పట్టొచ్చు.

### గల్ఫ్ దేశాలు ఇప్పుడు ఎలాంటి భద్రతా సవాళ్లను ఎదుర్కొంటున్నాయి?

ప్రారంభంలో అవి ఈ యుద్ధానికి సానుకూలం కాదు. ఎందుకంటే, చాలా దేశాలు ఇరాన్‌తో సంబంధాలను మెరుగుపరచుకున్నాయి. ఉదాహరణకు ఖతార్, ఇరాన్‌లు ప్రపంచంలోనే అతి పెద్ద గ్యాస్‌ఫీల్డ్‌ను సంయుక్తంగా కలిగి ఉన్నాయి. యూఏఈ కూడా ఇరాన్‌తో సత్సంబంధాలే నెరపుతోంది. చిరకాల శత్రుత్వం తరవాత చైనా మధ్యవర్తిత్వంతో సౌదీ అరేబియా, ఇరాన్‌ల మధ్య కూడా ఉన్నత స్థాయిలో రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ కారణంగానే ఈ ప్రాంతాన్ని అస్థిరపరిచే యుద్ధం పట్ల మొదట్లో ఇవేవీ ఆసక్తిగా లేవు. అయితే పోరు ప్రారంభమై ఆ ప్రాంతం మొత్తం వ్యాపించింది. వీలైనంత త్వరగా కాల్పుల విరమణ జరుగుతుందని గల్ఫ్ దేశాలు భావించాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య తరచూ ఘర్షణ నెలకొంటుండటంతో ఈ యుద్ధంతో టెహ్రాన్‌లో నాయకత్వం మార్పు జరుగుతుందేమో చూద్దామని కూడా అవి అనుకున్నాయి. ఒకవేళ ఇజ్రాయెల్, అమెరికా బలగాలు ఇరాన్ భూభాగంలోకి ప్రవేశించినా, అక్కడి పాలకులను మార్చడం చాలా కష్టం. ఇందుకు అఫ్గానిస్థాన్ పరిణామాలు ఒక ఉదాహరణ.

పశ్చిమాసియా వ్యవహారాల్లో భారత్ వైఖరి ఎలా ఉందంటారు?

చర్చల ద్వారా పరిష్కారం గురించి ఇండియా మాట్లాడుతోంది. ఇది మంచిదే కానీ- ఈ యుద్ధాన్ని ఎవరు ప్రారంభించారు, అసలు ఈ పరిస్థితి రావడం వెనక ఎవరి ప్రోద్బలం ఉంది తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని భారత్ స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సింది. యుద్ధం ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో ఉన్నారు. దీంతో అమెరికా, ఇజ్రాయెల్ వైపు భారత్ ఉందని అరబ్ దేశాలు భావించే పరిస్థితి వచ్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ మరణించినప్పుడు సంతాపం కూడా వెంటనే తెలపలేదు. తరవాత విదేశాంగ శాఖ కార్యదర్శిని ఇరాన్ ఎంబసీకి పంపి సంతాపం ప్రకటింపజేశారు. ఆపైన ఇరుదేశాల విదేశాంగ మంత్రుల మధ్య చర్చలు జరిగాయి. ఇంధన అవసరాలు, యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయుల రక్షణ నేపథ్యంలో ఈ మాటామంతీ అవసరమైంది. ప్రధాని మోదీ కూడా ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడినట్లు వార్తలొచ్చాయి. భారత్, ఇరాన్ మధ్య దీర్ఘకాలంగా సంబంధాలున్నాయి. భౌగోళికంగా ఆ దేశం మనకు దగ్గర కూడా. కాబట్టి ఆలస్యంగా అయినా సరైన నిర్ణయాలే తీసుకున్నారు. ఈ యుద్ధం పశ్చిమాసియాలో అమెరికా ప్రభావాన్ని తగ్గించి రష్యా, చైనాల పరపతిని పెంచుతుందా? రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఉంది. రాజకీయంగా లేదా ఆర్థిక, సైనిక సంపత్తి సాయంతో ఈ యుద్ధంలో చురుగ్గా పాల్గొనే అవకాశం లేదు. సిరియాలోనూ భాగస్వాములకు రష్యా మద్దతుగా నిలవలేకపోయింది. చైనాకూ ప్రస్తుతం సొంత సమస్యలున్నాయి. తైవాన్‌ను కలిపేసుకోవాలనే అంశంపైనే దాని దృష్టంతా ఉంది. అయితే, పశ్చిమాసియాలో చైనాకు ఆర్థిక ప్రయోజనాలున్నాయి. చమురు, గ్యాస్ విషయంలో ఈ ప్రాంతంపై డ్రాగన్ ఎక్కువగా ఆధారపడి ఉంది. ప్రత్యక్ష జోక్యం విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరిస్తోంది.

# ఇంధన భద్రతే.. భవిష్యత్ రక్షణ!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నాడిని శాసించే శక్తి చమురుది. ఆ సరఫరా వ్యవస్థలో చిన్నపాటి అలజడి రేగినా, దాని ప్రభావం ఖండాతరాలను దాటి సామాన్యుడి వంట గది వరకు చేరు తుంది. ప్రస్తుతం పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు, ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన 'హోర్ముజ్ జల సంధి' దిగ్బంధన భయాలు ఇంధన మార్కెట్‌ను కుదిపేస్తున్నా యి. కేవలం నెల రోజుల్లోనే బ్రెంట్ క్రూడ్ ధర 70 డాలర్ల నుం డి 110 డాలర్ల మార్కును దాటడం రాబోయే ఆర్థిక సునామీకి సంకేతం. యుద్ధ జ్వాలలు చల్లారకపోతే ఇది 150 డాలర్లకు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు..

### చమురు ఆయుధంగా మారడం కొత్త కాదు!

చమురును ఆయుధంగా మార్చుకోవడం ప్రపంచానికి కొత్తేమీ కాదు. 1973 అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం సమయంలో 'ఒపెక్' (ఌాజుజ) దేశాలు విధించిన ఆంక్షలు ఇంధన ధరలను రాత్రికి రాత్రే 300 శాతం పెంచి, ప్రపంచాన్ని అతలాకుతలం చేశాయి. ఆ తర్వాత ఇరాన్ విప్లవం, గల్ఫ్ యుద్ధం, నేటి రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం వరకు.. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ప్రతిసారి చమురు సంక్షోభానికే దారితీశాయి. ప్రపంచ వినియోగంలో సుమారు 20 శాతం వాటా కలిగిన హోర్ముజ్ జలసంధి గుండా సాగే రవాణా నిలిచిపోతే, అది కేవలం కొరతకు మాత్రమే కాదు, గ్లోబల్ రిసెషన్ (ఆర్థిక మాంద్యం)కు దారితీసే ప్రమాదముంది. భారతదేశం తన చమురు అవసరాల్లో దాదాపు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క డాలర్ ధర పెరిగినా మన దేశ విదేశీ మారక నిల్వలపై (ఖీశీతీవఱస్త్రఅ జు×ఛ్ష్మీఅస్త్రవ =వంవతీజవం) తీవ్ర ఒత్తిడి పడుతుంది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల రవాణా భారానికి, తద్వారా నిత్యావసరాల ధరల పెరుగుదలకు (ద్రవ్యోల్బణం) దారి తీస్తుంది. ఇది సామాన్యుడి కొనుగోలు శక్తిని హరించివేస్తుంది.

### ఇందన పొదుపు సామాజిక బాధ్యత!

అందుకే ఇంధన వినియోగ నియంత్రణ ఒక సామాజిక బాధ్యత.




ఇంధన పొదుపు కేవలం ప్రభుత్వం చేయాల్సిన పని కాదు.. అనవసర వినియోగం తగ్గించడం, 'కార్ పూలింగ్'ను ప్రోత్సహించడం, సమర్థవంతమైన ప్రజారవాణా వ్యవస్థను ప్రజలు ఆశ్రయించేలా అవగాహన కల్పించాలి. సంక్షోభ సమయాల్లో ఆదుకోవడానికి భూగర్భ చమురు నిల్వలను భారత్ ఇప్పటికే నిర్మించింది. వీటి సామర్థ్యాన్ని పెంచి, కనీసం 90 రోజులకు సరిపడా నిల్వలను సిద్ధం చేసుకోవాలి. తద్వారా అంతర్జాతీయ మార్కెట్ హెచ్చు తగ్గుల నుండి తక్షణ రక్షణ పొందవచ్చు.. అలాగే శిలాజ ఇంధనాలపై ఆధారపడటం తగ్గించడమే శాశ్వత పరిష్కారం. 'గ్రీన్ హైడ్రోజన్' మిషన్, ఎలక్ట్రిక్ వాహనాల ప్రోత్సాహకాలు, ఇథనాల్ బ్లెండింగ్ (పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే ప్రక్రియ)ను వేగవంతం చేయాలి. సౌర, పవన శక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరులలో భారత్ ఇప్పటికే అగ్రగామిగా ఎదుగుతోంది, దీన్ని మరింత విస్తరించాలి.

### ఇప్పుడు మేల్కొంటేనే..

ఇక మన దేశంలోనే ఉన్న చమురు, గ్యాస్ నిక్షేపాలను వెలికితీసేందుకు అత్యాధునిక సాంకేతికతను వాడాలి. అన్వేషణ రంగంలో ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. 1973 నాటి సంక్షోభం ప్రపంచానికి ఒక హెచ్చరిక అయితే, ప్రస్తుత పరిస్థితులు ఒక కార్యాచరణకు పిలుపు.. ఇంధన రంగంలో 'ఆత్మనిర్భరత' సాధించడం అంటే కేవలం ఆర్థిక విజయం మాత్రమే కాదు, అది దేశ సార్వభౌమత్వానికి రక్షణ. యుద్ధాలు, రాజకీయ విభేదాలు మన నియంత్రణలో లేకపోవచ్చు, కానీ మన ఇంధన వినియోగం, ప్రత్యామ్నాయ వనరుల అభివృద్ధి ఖచ్చితంగా మన చేతుల్లోనే ఉన్నాయి. ఇప్పుడు మేల్కొంటేనే రేపటి తరానికి సుస్థిరమైన, సురక్షితమైన ఆర్థిక భవిష్యత్తును అందించగలం.

# 'కోడ్'లకు వ్యతిరేకంగా తీర్మానం చేయాల్సిందే..

కార్మికులు, సంఘాల వ్యతిరేకతను పెడచెవినపెట్టి ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు మోదీ ప్రభుత్వం గెజిట్‌ను విడుదల చేసింది. 2020లో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కొత్తగా నాలుగు లేబర్ కోడ్‌లను రూపొందించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలను రద్దు చేయడాన్ని, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తేవడాన్ని దేశవ్యాప్తంగా కార్మికులు, కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు బలైన వాటిలో 37 రకాలైన భవన నిర్మాణ కార్మికులు ఎంతోకాలం నుంచి అనుభవిస్తున్న కార్మిక చట్టాలు సైతం ఉన్నాయి. విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థల బడా యాజమాన్యాలకు కట్టుబానిసలుగా కోట్లాది మంది అసంఘటిత కార్మికులు, సంఘటిత రంగంలోని కార్మికులు, జర్నలిస్టులు పనిచేయాలనే ఉద్దేశంతోనే ఈ నాలుగు లేబర్ కోడ్‌లను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిందనేది నిర్వివాదాంశం. నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా భవన నిర్మాణ కార్మికుల సెస్ నిర్వహణను ప్రభుత్వ ఆధీనంలో కాకుండా ప్రైవేట్ సంస్థల అధిపతుల అజమాయిషీలో పెట్టేందుకు సామాజిక భద్రత కోడ్‌ను 2020లో రూపొందించారు. సెస్‌ను, నిధులను, బోర్డు నిధులను కార్మికుల కోసం వినియోగించకుండా ఇతర పథకాలకు మళ్లించే చర్యలను అరికట్టేందుకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ఆడిట్ చేయించాలని, కార్మిక సంక్షేమ పథకాలకు బోర్డు నిధులను ఖర్చు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. జీఎస్టీని తెచ్చిన సమయంలో వివిధ రంగాల కార్మికులకు అమలులో ఉన్న సంక్షేమ పథకాలను కేంద్రం రద్దు చేసింది. 4 లేబర్ కోడ్‌లతో కార్మిక సంఘం ఏర్పాటు చేసుకొనే హక్కును లేకుండా చేస్తున్నది. మహిళలను రాత్రి వేళల్లో పనిచేయించేందుకు అవకాశం కల్పిస్తున్నది. భవన నిర్మాణ రంగంలో అత్యధికంగా మహిళలే ఉన్నందున వారి భద్రత మరింత



ప్రమాదంలో పడే అవకాశం ఉన్నది. ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి లాంటి కార్పొరేట్ సంస్థల అధిపతులు వారానికి 72 నుంచి 90 గంటలు అంటే రోజూ 12 నుండి 14 గంటల పాటు పనులు చేయాలని కార్మికులకు ఉపదేశాలిస్తున్నారు. ఆయా ప్రకటనల ప్రభావంతో భవన నిర్మాణ రంగంలో కార్మికుల పని గంటలు పెరిగే ప్రమాదం పొంచి ఉన్నది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్పొరేట్ సంస్థల రక్షకులుగానే మోదీ ప్రభుత్వం పాలన సాగిస్తుంది. వారి సంపాదన పెంచేందుకు కోట్లాది మంది ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన సంస్థలను తెగనమ్మడానికి పూనుకున్నది. 2014 నుండి మోదీ విధానాలను గమనిస్తే ప్రభుత్వరంగ సంస్థలు, దేశ సంపదలు, వనరులు, ఖనిజాలు, అడవులు, భూములు, ఇన్సూరెన్స్, ఎయిర్‌పోర్టులు, రైల్వే, సముద్రాలు, రక్షణ రంగంతో సహా అన్నింటినీ బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే చర్యలను అమలు చేస్తూ వస్తున్నది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తోడ్పడుతామని 2023లో ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ఎన్నికల హామీలో కాంగ్రెస్ పేర్కొన్నది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పడగానే 2024 ఆగస్టు 21న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు, బోర్డు నిధులను అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు రహస్య టెండర్లను పిలిచింది. దీనికి వ్యతిరేకంగా భవన నిర్మాణ కార్మిక సంఘాలు, కార్మికులు ఐక్యంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ మిషన్ మోదీ పథకం సాకుతో అమలు చేస్తున్న కుటిల ప్రయత్నాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు నిధులకు ప్రమాదకరంగా పరిణమించాయి. మోదీ ప్రభుత్వాన్ని అనుసరించే దిశగానే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నడుస్తున్నట్లు కనిపిస్తున్నది. కార్మికులకు ప్రమాదకరంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను బీజేపీయేతర రాష్ట్రాలైన తమిళనాడు, కేరళ, బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ఎట్టిపరిస్థితుల్లోనే అమలుచేసేది లేదని ప్రకటించాయి. కానీ తెలంగాణలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ లేబర్ కోడ్‌ల వల్ల జరిగే నష్టంపై ఎందుకు నోరు విప్పడం లేదు? బీజేపీయేతర రాష్ట్రాలు ప్రకటించినట్లుగా తెలంగాణలోప్రకటించకపోవడం వెనుక బడే బాయ్ మోదీతో ఉన్న బలమైన బంధమా? లేక బీజేపీ విధానాల పట్ల అనుకూలతా? అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైఖరి అనుమానాలకు దారితీస్తున్నది. మోదీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల్లో భాగంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తెలంగాణ రాష్ట్రంలో ఎట్టిపరిస్థితుల్లోనూ అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ మేరకు తీర్మానం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించాలి. నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయబోమని ప్రభుత్వంతో తీర్మానం చేయించే వరకు కోటి మంది భవన నిర్మాణ కార్మికులు, వారి కుటుంబాలు, మరో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు, వారి కుటుంబాలు ఉద్యమాన్ని సాగించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది.

## ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని

# రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం..



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) సికింద్రాబాద్ జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యొక్క దిష్టిబొమ్మ దహనం చేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యారంగానికి కనీసం 15శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్లో కేటాయించాలని కోరారు. విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.



విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేసారు. విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గౌతమ్,బేగంపేట్ టౌన్ సెక్రటరీ పవన్,పీజీ కాలేజీ ప్రెసిడెంట్ అభి, సెక్రటరీ పుండలీక్, శివరాజ్, వెంకట్,రమన్, చెన్నాయ, ఫారహన్ నాయకులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌కు

# వెళ్తున్న పంచాయతీ కార్మికుల హౌస్ అరెస్ట్..



నిజామాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా పంచాయతీ సిబ్బందిని పోలీసులు అడ్డుకున్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఏతోండ గ్రామంలో నిరసనలో పాల్గొనేందుకు సిద్ధమైన పలువురు పంచాయతీ కార్మిక నాయకులు, సిబ్బందిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌కు వెళ్తున్నామని, అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు రాజేశ్వరి తెలిపారు. హౌస్ అరెస్ట్ చేసిన వారిలో మండల అధ్యక్షురాలు రాజేశ్వరి కూడా ఉన్నట్లు సమాచారం.

# పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...

## దంపతులు మృతి...



మంచిర్యాల//మార్చి 17 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలో మంగళవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. కారు అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. మంచిర్యాలకు చెందిన లయన్స్ క్లబ్, క్రెడాయ్ సభ్యుడు ఎడ్ల శ్రీనివాస్ మరియు ఆయన భార్య రజిత ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరికి రిషిత అనే కుమార్తె ఉండగా, ఆమె హైదరాబాద్‌లో చదువుకుంటోంది. కూతురిని చూసేందుకు శ్రీనివాస్ దంపతులు ఇటీవల హైదరాబాద్‌కు వెళ్లారు.కూతురిని చూసుకుని సోమవారం రాత్రి తిరిగి మంచిర్యాలకు బయలుదేరిన వారు మంగళవారం తెల్లవారుజామున పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ సమీపానికి చేరుకున్న సమయంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కల్వర్ట్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న శ్రీనివాస్, రజితలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు.ఈ ఘటనతో కుటుంబ సభ్యులు,బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ ప్రమాద వార్త మంచిర్యాల పట్టణంలో విషాద ఛాయలను నింపింది. శ్రీనివాస్ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వ్యక్తిగా స్థానికులకు పరిచయం ఉండటంతో పలువురు ప్రముఖులు, స్నేహితులు వారి మరణంపై సంతాపం వ్యక్తం చేశారు.

# కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లో ఆలయంలో భారీ చోరీ...



కరీంనగర్//మార్చి 17 (ఆకాంక్ష) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగులు ఆలయ తాళాలు పగలగొట్టి స్వామివారి ఆభరణాలను అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.వివరాల్లోకి వెళ్తే.. సోమవారం సాయంత్రం ఆలయ అర్చకులు నిత్య పూజలు పూర్తి చేసి ఆలయ తలుపులకు తాళాలు వేసి ఇంటికి వెళ్లారు. మంగళవారం తెల్లవారు జామున ఆలయ శుద్ధి పనుల కోసం వచ్చిన సిబ్బంది ఆలయ తాళాలు పగలగొట్టబడినట్టు గమనించి అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే ఈ విషయాన్ని అర్చకులకు తెలియజేశారు.అర్చకులు ఆలయానికి చేరుకుని పరిశీలించగా స్వామివారి కిరీటం, అమ్మవారి నగలు సహా పలు విలువైన ఆభరణాలు కనిపించక పోవడంతో ఆలయ కమిటీ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ప్రాథమిక అంచనా ప్రకారం దొంగిలించబడిన ఆభరణాల విలువ రూ.10 లక్షలకుపైగా ఉండొచ్చని ఆలయ వర్గాలు తెలిపాయి.దొంగలు ఆలయ ద్వారం వద్ద గునపం, వాటర్ బాటిల్ వంటి వస్తువులు ఉంచి ప్రశాంతంగా చోరీ చేసినట్లు ఆనవాళు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఫింగర్ ప్రింట్, క్లూజ్ టీం విభాగాలకు సమాచారం అందించి ఆధారాలు సేకరిస్తున్నారు.ఈ ఘటన ఎల్ఎండీ కాలనీతో పాటు మహాత్మా నగర్ పరిసర ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు కేసు నమోదు చేసి దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# నల్లగొండ జిల్లాలో ఆశా వర్కర్ల మహాధర్నా...

## రూ.18 వేల ఫిక్సిడ్ వేతనం

## నిర్ణయించాలని సిఐటియు డిమాండ్..



నల్లగొండ//మార్చి 17 (ఆకాంక్ష) : ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, జనవరిఫిబ్రవరి నెలల పారితోషికాలను వెంటనే చెల్లించాలని సిఐటియు నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎండి సలీం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు భారీ సంఖ్యలో మహాధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి సలీం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత ఇరవై సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారని చెప్పారు. ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్నప్పటికీ ఆశా వర్కర్లకు ఇప్పటివరకు సరైన చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్యారెంటీ ఫిక్స్ వేతనం కూడా ఇప్పటివరకు నిర్ణయించక పోవడం విచారకరమని అన్నారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు నిరవధిక సమ్మె నిర్వహించినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాలేదని తెలిపారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటికీ ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సలీం విమర్శించారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేల అంత్యక్రియల ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వంటి హామీలు ఇచ్చినా అవి అమలు కాలేదని పేర్కొన్నారు. అదనంగా పి.ఆర్.సి ఎరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీకి సంబంధించిన డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ప్రతి నెలా అందాల్సిన పారితోషికాలు కూడా సమయానికి రాక పోవడంతో ఆశా వర్కర్లు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేక సమస్యలు పెండింగ్‌లో ఉండటంతో ఆశా వర్కర్ల జీవన పరిస్థితులు మరింత కష్టతరంగా మారాయని తెలిపారు.అందువల్ల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నేషనల్ హెల్త్ మిషన్‌కు తగిన నిధులు కేటాయించి ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మహాధర్నాలో జిల్లాకు చెందిన ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి...

## అఖిల భారత ఐక్య రైతు సంఘం...



పాల్వంచ//మార్చి 17 (ఆకాంక్ష) : రాష్ట్ర ప్రభుత్వం యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధులను రైతులకు ఏకకాలంలో విడుదల చేయాలని, అలాగే రైతులు పండించిన మొక్కజొన్న, ఎర్రజొన్న తదితర పంటలకు కనీస మద్దతు ధరలను అమలు చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ రైతాంగం పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయని, దీనివల్ల రైతాంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.వానాకాలం సీజన్ ముగిసి యాసంగి సీజన్ సగానికి చేరుకున్నప్పటికీ రైతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందలేదని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్ బాడుగలు, నాట్లు తదితర వ్యవసాయ ఖర్చుల కోసం రైతులు అధిక వడ్డీకి ప్రైవేట్ అప్పులు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతు భరోసా సకాలంలో అందకపోవడంతో రైతులు అప్పుల భారంలో కూరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే మొక్కజొన్నతో పాటు ఇతర పంటలు రైతుల వద్దకు వచ్చినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని అన్నారు. వెంటనే మార్కెట్లు ప్రారంభించి రైతుల పంటలను కొనుగోలు చేయాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోత్ ధర్మ, మాచర్ల సత్యం, జాటోత్ కృష్ణ, బైరు వెంకటేశ్వర్లు, బానోత్ వీరు, బాలు, శత్రు, వీరస్వామి, రమణి, సరోజ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం...




కరీంనగర్//మార్చి 17 (ఆకాంక్ష) : ప్రతి వ్యక్తి ఉజ్వల భవిష్యత్‌కు క్రమ శిక్షణ అనే గట్టి పునాది అవసరమని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, రచయిత, విశ్రాంత ప్రిన్సిపాల్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. టీనేజీ దశలో స్వయం నియంత్రణను పెంపొందించుకొని మంచి అలవాట్లతో ముందుకు సాగితే ఎంచుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలోని భగత్ నగర్‌లో ఉన్న సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కౌమార దశలో యువత మనసు చంచలంగా ఉండటం సహజమని, అయితే అదే సమయంలో తమను తాము నియంత్రించుకొని సన్మార్గంలో నడిచిన వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. విద్యార్థులు తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకుని చదువుపై దృష్టి సారించాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఇచ్చే సూచనలు, సలహాలను పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.మన జీవనశైలి, అలవాట్లు మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని పేర్కొంటూ విద్యార్థులు సానుకూల దృక్పథంతో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని, అయితే పరీక్షల ఫలితాలనే జీవితంలో అంతిమ విజయంగా భావించకూడదని, ప్రతిరోజూ అభివృద్ధి దిశగా ప్రయాణించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని తెలిపారు. అంతర్జాతీయ లయన్స్ సంస్థ నిర్వహిస్తున్న లయన్స్ క్వెస్ట్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మంచి విలువలు, బాధ్యతాభావం పెంపొందుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్వెస్ట్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని మానసతో పాటు సుమారు 160 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పనిచేసే సామర్థ్యం ఉన్నా- దేశంలో 40% పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు: రిపోర్ట్

## దేశంలో నిరుద్యోగ సమస్యపై కీలక నివేదిక రిలీజ్- పట్టభద్రులు చదువు పూర్తైన వెంటనే ఉద్యోగం పొందలేకపోతున్నారని వెల్లడి



దేశంలో నిరుద్యోగంపై కీలక నివేదిక వెలువడింది. భారత్‌లో 20-29 ఏళ్ల మధ్య వయసున్న 63 మిలియన్ల మంది పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నట్లు తేలింది. ఈ పట్టభద్రుల్లో ఏడు శాతం మందే గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నట్లు వెల్లడైంది. ఈ మేరకు అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' పేరిట తాజాగా నివేదిక విడుదల చేసింది.

'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక ప్రకారం

పట్టభద్రుల్లో నిరుద్యోగం అధికంగానే ఉంది. 15-25 ఏళ్ల మధ్య వయసు వారిలో దాదాపు 40 శాతం, 25- 29 ఏళ్ల మధ్య వయసు వారిలో 20 శాతంగా నిరుద్యోగం ఉంది. తమ గ్రాడ్యుయేషన్ పూర్తైన ఏడాదిలోపు అతి కొద్ది మంది మాత్రమే స్థిరమైన జీతంతో కూడిన ఉద్యోగాలు పొందుతున్నారు. ఇటీవలి సంవత్సరాలలో పట్టభద్రుల జనాభా పెరగడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమైంది.

'పట్టభద్రుల సంఖ్య పెరిగింది'

"గత కొన్ని దశాబ్దాలుగా దేశంలో యువ జనాభా సంఖ్య గణనీయంగా పెరిగింది. అలాగే ఉన్నత విద్యనభ్యసించేవారి సంఖ్య కూడా పెరిగింది. దీంతో యువ పట్టభద్రుల సంఖ్యలో కూడా పెరుగుదల కనిపించింది. 2023 నాటికి 20- 29 ఏళ్ల మధ్య వయసు ఉన్న 63 మిలియన్ల పట్టభద్రుల్లో 11 మిలియన్ల మంది నిరుద్యోగులుగా ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యా అంతరాలను పూడ్చడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించింది. ఉన్నత విద్యలో మొత్తం నమోదు నిష్పత్తులు దేశ అభివృద్ధి స్థాయికి అనుగుణంగా ఉన్నాయి. లింగ, కుల ప్రాతిపదికన విద్యను పొందడంలో ఉన్న సామాజిక, ఆర్థిక అడ్డంకులు తగ్గాయి. దాని ఫలితంగా భారత్‌లో కార్మిక మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్న శ్రామిక శక్తి మరింత సమర్థవంతంగా ఉంది" అని స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదికలో పేర్కొంది. యువ పట్టభద్రుల్లో నిరుద్యోగం రేటు అధికంగా ఉందని నివేదికలో తేలింది. ఉన్నత విద్య చదివే యువకులు సంఖ్య 2017లో 38 శాతం ఉండగా, అది 2024 చివరి నాటికి 34 శాతానికి పడిపోయిందని వెల్లడించింది. వీరిలో అధిక శాతం మంది తమ కుటుంబ పోషణ కోసం చదువును మానేస్తున్నారని స్పష్టం చేసింది. "చాలా మంది యువకులు చదువు మానేయడానికి చెప్పే అత్యంత సాధారణ కారణం కుటుంబాన్ని పోషించడం కోసమే. 2017లో ఈ కారణాన్ని పేర్కొన్న వారి వాటా 58 శాతంగా ఉంది. 2023 నాటికి ఇది 72 శాతానికి పెరిగింది" అని నివేదికలో వెల్లడైంది. 2004-2025 నుంచి 2023 వరకు ఏటా సుమారు 50 లక్షల మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తున్నారని నివేదిక పేర్కొంది. వారిలో కేవలం 28 లక్షల మంది మాత్రమే ఉపాధి పొందుతున్నారని వెల్లడించింది. వీరిలో ఇంకా చాలా తక్కువ మంది మాత్రమే మంచి జీత భత్యాలు పొందే ఉద్యోగాలను సంపాదిస్తున్నారని స్పష్టం చేసింది. ఇది పట్టభద్రులలో పెరుగుతున్న నిరుద్యోగానికి, ఆదాయ వృద్ధి మందగించడానికి దోహదపడిందని తెలిపింది. "ఉద్యోగం పొందే సమయంలో నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారి జీతాలు ఎక్కువగా ఉంటాయి. నాన్ గ్రాడ్యుయేట్స్‌తో పోలిస్తే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారి శాలరీ రెట్టింపు ఉండొచ్చు. ఉద్యోగ అనుభవం పెరుగుతున్న కొద్దీ ఈ శాలరీ వ్యత్యాసం మరింత పెరుగుతుంది. అయితే, యువ పట్టభద్రులు ఉద్యోగ ప్రారంభంలో తక్కువ జీతాన్ని పొందుతున్నారు" అని 'స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా' నివేదిక పేర్కొంది.

## సింగరేణిలో నాలుగు లేబర్ కోడులు అమలు చేయొద్దు..

### ఐఎఫ్‌టీయూ డిమాండ్...



గోదావరిఖని//**మార్చి 17 (ఆకాంక్ష)** : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను సింగరేణి సంస్థలో అమలు చేయవద్దని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం జీఎల్‌బీకేఎస్ ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్‌జీ1 ప్రాంత డీజీఎం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జీఎల్‌బీకేఎస్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని తెలిపారు. వాటిని ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని గెజిట్ విడుదల చేసినట్లు చెప్పారు. ఈ లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెల్లో సింగరేణి కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారని పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడులు కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగించే విధంగా ఉన్నాయని, పార్లమెంటులో సమగ్ర చర్చలు జరపకుండా, కార్మిక సంఘాలతో సంప్రదింపులు లేకుండా కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడానికి ప్రయత్నించడం తగదని విమర్శించారు. ఈ చర్యలన్నీ కార్పొరేట్ సంస్థలను సంతృప్తి పరచడానికేనని ఆరోపించారు. దేశంలోని కార్మిక వర్గాన్ని పెట్టుబడి దారులకు కట్టుబానిసలుగా మార్చే ఈ లేబర్ కోడులను సింగరేణిలో అమలు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎల్‌బీకేఎస్ ఐఎఫ్‌టీయూ రామగుండం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, డివిజన్ కార్యదర్శి చింతల శేఖర్, ఐ రాజేశం, ఎం కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో

## పత్యేక పారిశుధ్య కార్యక్రమం...



మంథని//**మార్చి 17 (ఆకాంక్ష)** : మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని బోయిని పేట, దుబ్బగూడెం, గొల్ల గూడెం లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమములోమున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు శ్రీ జంబోజు సమ్మయ్య, పోలు శివ, గుండా రాజు, నక్క నాగేంద్ర, అట్టెం రాజు, సబ్బని సమ్మయ్య, నడిపి రాజు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం...




నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 17 (ఆకాంక్ష)** : ప్లాస్టిక్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులు సూచించారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మదన్ మోహన్ తెలిపారు. మన తెలంగాణ పరిశుభ్ర తెలంగాణ" నినాదంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ మరియు కళాశాల ఎకో క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి సాజీనా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాజీనా మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్లాస్టిక్ పెద్ద సమస్యగా మారిందని, దాని నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సూచించారు. ప్లాస్టిక్ నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని, ఇతరులను కూడా చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఉమాదేవి, కోదండరాములు, రామకృష్ణ, ముజఫర్, దశరథం, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యార్థికి ల్యాప్‌టాప్ పంపిణీ...



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 17 (ఆకాంక్ష)** :నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో ఒక విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను పంపిణీ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం పర్వతాయపల్లి గ్రామానికి చెందిన సాంబ కవిత ఇబ్రహీంపట్నంలోని శ్రీ దత్త గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో బి.టెక్ మూడవ సంవత్సరం చదువుతున్న సందర్భంగా ఆమెకు ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్నుతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం విద్యార్థులకు శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని, కుటుంబానికి మరియు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్య అభివృద్ధికి మార్గమైతే, సాంకేతికత విజయానికి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.

### ఐరిష్ ఫోటో యాప్ విధానని రద్దు చేయాలి - బూడిద గణేష్



మంథనిరూరల్//**మార్చి 17 (ఆకాంక్ష)** : మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి జిరాంజి పథకాన్ని ముందుకు తీసుకు వచ్చిందని అన్నారు. ఐరిష్ ఫోటో యాప్ విధానాన్ని అమలు చేయడం ఈ పథకం అమలులో ఒక భాగం అని అన్నారు. ఈ విధానం వలన కూలీలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఉంటదని, సర్వర్ డౌన్ నెట్ పనిచేయకపోవడం సిగ్నల్స్ అందకపోవడం తదితర సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల ఫోటోలు యాప్ లో అప్లోడ్ కావడంలేదని అన్నారు. రెండుసార్లు ఫోటోలు తీయడం ఫోటోకి ఫోటోకి మధ్యలో నాలుగు గంటల సమయం పెట్టడం వల్ల కూలీలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కొలతలు ఎక్కువగా పెట్టడం వల్ల కూలీలు పనిచేయని పరిస్థితి ఉందని అన్నారు. ఉపాధి హామీ పనులు ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని అన్నారు. సీనియర్ మెట్లుగా పనిచేస్తున్న వారికి గత సంవత్సరం కాలంగా బిల్లులు అందటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర బిజెపి ప్రభుత్వం స్పందించి ఐరిస్ ఫోటో యాప్ విధానాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాలలో అమలవుతున్న విషమ షరతులను తొలగించి బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి కీలకమైన జనాభా గణనను తప్పులు లేకుండా నిర్వహించాలి...

**భారత చరిత్రలో తొలిసారి డిజిటల్ విధానంలో జనాభా గణన...**

**యజమాని మొబైల్ యాప్ ద్వారానే స్వయంగా నమోదు అవకాశం...**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచనలు...**






నాగర్ కర్నూల్/**మార్చి 17 (ఆకాంక్ష)** : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే జనాభా గణనను సుమారు 15 సంవత్సరాల అనంతరం నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అవగాహనతో, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. ఈ ముఖ్యమైన ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడంలో జిల్లా సెన్సస్ ఛార్జ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ ఐడీఓసీ సమావేశ మందిరంలో మార్చి 15 నుండి 17వ తేదీ వరకు జిల్లా సెన్సస్ ఛార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనాభా గణన రెండు విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి విడత మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుందని, రెండో విడత 2027 ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ పద్ధతిలో నిర్వహించడం ప్రత్యేకతగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. జనాభా గణన ప్రారంభానికి ముందు 15 రోజుల పాటు ప్రజలకు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. ఏప్రిల్ 26 నుండి మే 10 అర్ధరాత్రి వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ఇంటి యజమానులు తమ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా ంఎ.ఎవఅంబం.న్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో లాగిన్ అయి స్వయంగా ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. 16 భాషల్లో రూపొందించిన హెచ్.ఎల్.ఓ పోర్టల్ ద్వారా ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఆస్తులు తదితర అంశాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. యజమాని స్వయంగా చేసిన ఎన్యూమరేషన్ ప్రత్యేక సైట్‌లో భద్రపరచబడుతుందని, అనంతరం మే 11 నుండి ప్రారంభమయ్యే అధికారిక జనాభా గణన సమయంలో అధికారులు ఇంటికి వచ్చి వివరాలు ధృవీకరించి ఫైనల్ సబ్మిట్ చేసిన తర్వాతే అవి శాశ్వతంగా సర్వర్‌లో నమోదు అవుతాయని కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలు ఈ స్వంత ఎన్యూమరేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన జాయింట్ డైరెక్టర్ బి.లాజర్, మాస్టర్ ట్రైనర్ శివరామకృష్ణ, రాజేశ్వర్ మరియు టెక్నికల్ సపోర్ట్ టీమ్ సభ్యులు అధికారులకు జనగణన ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీపీఓ సుజాత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

### పాలెం గ్రామంలో అండర్ డ్రైనేజీ,

## సీసీ రోడ్లపై సర్పంచ్ పరిశీలన...



నాగర్ కర్నూల్ టౌన్//**మార్చి 17 (ఆకాంక్ష)** : నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో అండర్ డ్రైనేజీ, సీసీ రోడ్ల ఏర్పాటుపై గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని రెండో వార్డులోని పోచమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఆయన అక్కడ మురుగునీటి సమస్య తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. చెరువు గుండం వద్ద మురుగునీరు పారుతుండటంతో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే కాలనీలో సీసీ రోడ్లు నిర్మిస్తే రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామం చివర భాగంలో విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్ పోచమ్మ దేవాలయ పరిసరాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో మాజీ వార్డు సభ్యుడు సొప్పరి బాలస్వామి, కాలనీవాసులు పాల్గొన్నారు.

### టీఎన్జీవో ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు...

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్...




నాగర్ కర్నూల్ //**మార్చి 17 (ఆకాంక్ష)** :పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ భవన్ లో మంగళవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు మరియు ముస్లిం ఉద్యోగస్తులకు ఇఫ్తార్ విందును ఇచ్చినట్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్, జిల్లా కార్యదర్శి షర్ఫుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగ మిత్రులు సోదరులు పవిత్రంగా ఉంటారని, ఈ మాసంలో ఒకరోజు వారికి ఇఫ్తార్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొత్ర బాలాజీ, చెన్నకేశవులు, పి.కళ్యాణ్ కృష్ణారావు, జ.కే.వెంకటేష్, శ్రావణ్, కరిముల్లా, రహీం అహ్మద్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముస్లిం ఉద్యోగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వడ్డేగేరి సుంకులమ్మ అమ్మవారి దేవాలయం కళకళ...



వెల్దుర్తి//**మార్చి 17 (ఆకాంక్ష)** : వెల్దుర్తి మండల కేంద్రమైన స్థానిక పట్టణంలో కొలువైన శ్రీ శ్రీ వడ్డేగేరి సుంకులమ్మ, అమ్మవారి దేవాలయం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని అపూర్వమైన భక్తి వాతావరణంలో కళకళలాడుతోంది. నూతన సంవత్సరాది సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ కాంతి దీపాలతో, రంగురంగుల పూలమాలలతో శోభాయమానంగా అలంకరిస్తారు. తదుపరి ఉగాది రోజున అమ్మవారి ఉత్సవ పల్లకి సేవ పుర వీధుల్లో ఘనంగా నిర్వహించబడనుంది. ఈ మహోత్సవంలో వడ్డెర కులస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి సేవ కార్యక్రమంలో నిమిఘం అవుతారు. భక్తుల హర్షధ్వానాలతో వీధులు మారుమోగేలా కార్యక్రమం వైభవంగా జరగనుంది. తదుపరి కార్యక్రమంగా భక్తులు ఇంటింటికి అమ్మవారి ఆశీస్సుల కోసం ప్రతి ఒక్క భక్తులు, కాయ, కర్పూరంతో బోనాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటారు. ఈ ఉత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు భక్తులలో ఐక్యతను పెంపొందిస్తుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## కొక్కెర వ్యాధితో వేలాది కోళ్లు మృతి...

### పౌల్ట్రీ రైతులకు భారీ నష్టం...



మెదక్//**మార్చి 17 (ఆకాంక్ష)** : ఉమ్మడి మెదక్ జిల్లాలో పౌల్ట్రీ రంగాన్ని కొక్కెర వ్యాధి తీవ్రంగా కుదిపేస్తోంది. వాతావరణ మార్పుల కారణంగా వేగంగా వ్యాపిస్తున్న ఈ వ్యాధి వల్ల వేలాది కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్ల మరణాలతో పౌల్ట్రీ రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే అనేక ఫారాల్లో భారీ నష్టం సంభవించడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో ఒకే పౌల్ట్రీ ఫామ్‌లో సుమారు 8 వేల కోళ్లు ఈ వ్యాధి కారణంగా చనిపోయినట్లు స్థానిక సమాచారం. ఇదే సమయంలో మెదక్ జిల్లాలోని పలు మండలాల్లో కలిపి సుమారు 80 వేలకు పైగా కోళ్లు మృతి చెందినట్లు అంచనాలు వ్యక్తమవుతున్నాయి. కోళ్ల మృతితో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్నారు. పశువైద్య నిపుణుల వివరాల ప్రకారం పారామిక్సో వైరస్ కారణంగా వచ్చే ఈ కొక్కెర వ్యాధి కోళ్లలో వేగంగా వ్యాపిస్తుంది. ఈ వైరస్ ప్రభావంతో కోళ్ల శ్వాసకోశ వ్యవస్థ, జీర్ణకోశ వ్యవస్థతో పాటు నాడీ వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది. వ్యాధి సోకిన కోళ్లు తినకపోవడం, బలహీనత, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పౌల్ట్రీ రైతులు తక్షణమే జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యులు సూచిస్తున్నారు. కోళ్లకు లసోటా వ్యాక్సిన్ వేయించడం, విటమిన్లు అందించడం ద్వారా ఈ వ్యాధి ప్రభావాన్ని తగ్గించవచ్చని చెప్పారు. ఫారాల్లో పరిశుభ్రత పాటించడం, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశు వైద్యులను సంప్రదించడం అవసరమని అధికారులు సూచించారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రాంతాల్లో కోళ్ల మరణాలు పెరుగుతుండటంతో పౌల్ట్రీ రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాధి మరింతగా వ్యాపించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సహాయం అందించాలని వారు కోరుతున్నారు.

### జర్నలిస్ట్ అమీర్‌ను పరామర్శించిన వెల్దుర్తి ఎస్సై నరేష్...



వెల్దుర్తి//**మార్చి 17 (ఆకాంక్ష)** : వెల్దుర్తి మండలానికి చెందిన జర్నలిస్ట్ అమీర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన వెల్దుర్తి ఎస్సై నరేష్ మంగళవారం అమీర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం వెల్దుర్తి హైవేపై అమెజాన్ కార్యాలయం ఎదుట గుర్తు తెలియని వాహనం ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో ఆటోలో కుటుంబ సభ్యులతో ప్రయాణిస్తున్న అమీర్ తీవ్ర గాయాలు పొందారు. ప్రస్తుతం ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎస్సై నరేష్ అమీర్ ఇంటికి చేరుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అమీర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై వెంట పాత్రికేయులు తాజ్ బాబా, నజీర్, అలాగే పోలీసు సిబ్బంది షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును

## పరిశీలించిన కలెక్టర్ ప్రతిమా సింగ్...



మెదక్//**మార్చి 17 (ఆకాంక్ష)** : మెదక్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే దిశగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామంలో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను, అక్కడ అమలు చేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను సోమవారం ఆమె పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఆయిల్ పామ్ సాగులో ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి పంటకు ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటల సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను రైతులు ప్రోత్సహించాలని సూచించారు. నీటి వనరుల పరిరక్షణకు డ్రిప్ ఇరిగేషన్ వంటి ఆధునిక సాగు పద్ధతులను ఎక్కువగా వినియోగించాలని అధికారులకు ఆదేశించారు. రైతులు కూడా సంప్రదాయ పంటలతో పాటు ఆరుతడి వాణిజ్య పంటలపై దృష్టి సారిస్తే మంచి ఆదాయం పొందే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు అవసరమైన సాంకేతిక సహాయం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

### పెద్దపల్లి జిల్లా మంథనిలో గంజాయి అక్రమ రవాణా భగ్నం...

ముగ్గురు అరెస్ట్...



మంథని//**మార్చి 17 (ఆకాంక్ష)** : పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాను పోలీసులు భగ్నం చేశారు. గడుదలగండి ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి గంజాయి, వాహనాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మంథని సబ్ ఇన్‌స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుళ్లు శివకుమార్, ఆదేశ్ సంయుక్తంగా గడుదలగండి ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి సుమారు 120 గ్రాముల గంజాయి లభ్యమైంది. దీంతో వారిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన నిందితులు



చందు సంతోష్ (తండ్రి లక్ష్మణ్) గోపాలపూర్ గ్రామానికి చెందినవాడు కాగా, కోల శ్రావణ్ (తండ్రి కేశవ్), అల్లెం అరుణ్ (తండ్రి తిరుపతి) కాటారం మండలం చింతకాని గ్రామానికి చెందినవారని పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి రెండు మోటార్ సైకిళ్లు, రెండు మొబైల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాపై కట్టడి చేయడానికి పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

### మంథనిలో ఇంటి దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్...




మంథని//**మార్చి 17 (ఆకాంక్ష)** : పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఇంటి దొంగతనం కేసును పోలీసులు చేధించి నిందితుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంథని ప్రాంతంలోని ఒక ఇంట్లో జరిగిన దొంగతనం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సమయంలో నిందితుడు తిరునాహరి రాజు (తండ్రి సుధాకర్)ను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా అతడు ఇంటిలో దొంగతనం చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి సుమారు 9.30 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అధికారికంగా అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ చర్యను మంథని సబ్ ఇన్‌స్పెక్టర్ డి. రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుళ్లు అనిల్, శివకుమార్, నితిన్, రామకృష్ణ మరియు వంశీ కలిసి నిర్వహించారు. పోలీసులు కేసుపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# జేడియు పార్టీ బిగ్ షాక్..

## సీనియర్ నాయకుడు కెసి. త్యాగి పార్టీకి గుడ్ బై...



పాట్నా//మార్చి 17 (ఆకాంక్ష) : జనతా దళ్ యునైటెడ్ (జేడియు) పార్టీ బిగ్ షాక్ తగిలింది. మంగళవారం (మార్చి 17న) సీనియర్ నాయకుడు కె.సి. త్యాగి పార్టీకి గుడ్ బై చెప్పారు. అధినేత నితీష్ కుమార్ రాజ్యసభ ఎన్నికల్లో విజయం సాధించిన మరుసటి రోజే త్యాగి పార్టీని వీడడంతో పార్టీలో కలకలం రేపుతోంది. జేడీయూ నుంచి బయటకు వచ్చిన త్యాగి.. వేరే పార్టీలో చేరతారా లేక సొంత పార్టీని ఏర్పాటు చేస్తారా అనే విషయమై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి.

# ఛాతిలో గన్‌తో కాల్చుకుని వ్యక్తి మృతి ..

## ఢిల్లీ వీడియో వైరల్



న్యూఢిల్లీ//మార్చి 17 (ఆకాంక్ష) : ఓ ఫ్రెండ్ వీడియో రికార్డ్ చేస్తుండగానే.. ఢిల్లీలోని ఓ వ్యక్తి గన్‌తో తన ఛాతిలో కాల్చుకున్నాడు. ప్రస్తుతం ఈ ఘటనకు చెందిన వీడియో వైరల్ అవుతోంది. వీడియో తీస్తున్న వ్యక్తికి.. తన మిత్రుడు ఏం చేస్తున్నాడో తెలియకుండా ఆ ఘటన జరిగిపోయింది. ఒళ్లు జలదరించే రీతిలో ఉన్న వీడియోలో.. ఓ వ్యక్తి పిస్తోల్‌లోని మ్యాగ్జిన్ లోడ్ చేశాడు. ఆ తర్వాత ఆ వెపన్‌ను తన ఛాతిలో పెట్టుకుని ట్రిగ్గర్ నొక్కాడు. మ్యాగ్జిన్‌లోకి ఎలా బుల్లెట్ పెట్టారో వీడియో తీస్తున్న వ్యక్తి చెప్పాడు. బటన్ క్లిక్ చేస్తే అది లోపలికి వెళ్తుందని పేర్కొన్నాడు. చూడటానికి ఫిట్‌గా ఉన్న వ్యక్తి.. సైలెంట్‌గా గన్ తీసి తన ఛాతిలో కాల్చుకునే ప్రయత్నం చేస్తాడు.ఆ సమయంలో వీడియో తీస్తున్న వ్యక్తి ఫైరింగ్ చేయవద్దు అంటాడు. కానీ కొన్ని క్షణాల తర్వాత ఆ వ్యక్తి గన్‌ను ఛాతిలో ఎడమవైపు పెట్టుకుని కెమెరాకు స్మైల్ ఇస్తూ ట్రిగ్గర్‌ను సడెన్‌గా నొక్కేస్తాడు. అతని శరీరం నుంచి రక్తం చిందే మూమెంట్ కూడా వీడియోకు చిక్కింది.గన్‌తో కాల్చుకున్న వ్యక్తిని పవన్‌గా గుర్తించారు. న్యూ అశోక్ నగర్‌లో ఈ ఘటన జరిగింది. ఆస్పత్రికి తీసుకెళ్లగా ఆ వ్యక్తి మరణించినట్లు తేల్చారు. వీడియోలో ఉన్న పిస్తోల్‌కు లైసెన్స్ ఉంది. ఆ వీడియో తీస్తున్న వ్యక్తిదే ఆ పిస్తోల్. ఈ ఘటనకు చెందిన దర్యాప్తు చేపడుతున్నారు.

# పూరి గుడిసెలు లేదా టెంట్ తరహా తాత్కాలిక ఆవాసాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు...



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో పూరి గుడిసెలు ఉన్నవారు లేదా టెంట్ తరహా తాత్కాలిక ఆవాసాలు ఏర్పాటుచేసుకున్న వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా రాష్ట్ర సర్కార్ సన్నాహాలు చేస్తున్నది. లేకపోతే కేంద్రం నుంచి నిధులు వచ్చే అవకాశం లేనందున పక్కా ఇల్లు లేనివారిని గుర్తించేందుకు సర్వే చేపట్టాలని నిర్ణయించింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 3.5లక్షల ఇండ్లు కేటాయించగా, అందులో 2.5లక్షల ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రాష్ట్రానికి 1.3లక్షల పట్టణ ప్రాంత ఇండ్లు సహా మొత్తం 4.5లక్షల ఇండ్లు మంజూరు చేసింది. ఇందులో భాగంగా కేంద్రం పట్టణ ఇండ్లకు రూ.1.5లక్షలు, గ్రామీణ ఇండ్లకు రూ.72వేల చొప్పున మంజూరు చేస్తుంది. కేంద్ర మార్గదర్శకాల్లో ముఖ్యంగా పక్కా ఇల్లు లేనివారు, ఇంట్లో రిఫ్రిజిరేటర్, కారు, మోటరైజ్డ్ వ్యవసాయ యంత్రాలు, రూ.50వేల పరిమితి వరకు ఉన్న కిసాన్ క్రెడిట్ కార్డు(కేసీసీ), ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లేక ఆదాయపు పన్ను చెల్లించేవారు ఉంటే పీఎంఏవై పథకం కింద ఇల్లు పొందేందుకు అనర్హులు.ఈ క్రమంలో మంజూరైన ఇండ్లకు నిధులు సక్రమంగా విడుదల కావాలంటే పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్మించి ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన లబ్ధిదారుల జాబితాలో చాలావరకు పేర్లను కేంద్రం తొలగించడంతో రాష్ట్ర సర్కార్ పునరాలోచనలో పడింది. ఇందులో భాగంగా ఇప్పటికే ఇండ్లు నిర్మాణంలో ఉన్న లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడంతో పాటు కొత్తగా లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పూర్తిగా నిరుపేదలను మాత్రమే గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను ఆదేశించింది.

# జగిత్యాల జిల్లాలో దారుణం...

## గర్భిణి యూట్యూబర్ వైష్ణవి హత్య...



జగిత్యాల//మార్చి 17 (ఆకాంక్ష) : జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో మంగళవారం ఉదయం దారుణ ఘటన చోటు చేసుకుంది. యూట్యూబర్‌గా గుర్తింపు పొందిన వైష్ణవి (24)ను ఆమె భర్త చిత్తారి హరిబాబు కత్తితో దాడి చేసి హతమార్చడం స్థానికంగా కలకలం రేపింది. గర్భిణిగా ఉన్న వైష్ణవి మృతి గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వైష్ణవి మరియు హరిబాబు రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత కొంతకాలం సాఫీగా సాగిన వారి దాంపత్య జీవితం, ఇటీవల విభేదాలతో ఉద్రిక్తంగా మారింది. కుటుంబ సమస్యలు, అనుమానాలు కారణంగా తరచూ ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. మంగళవారం ఉదయం కూడా ఇద్దరి మధ్య వాగ్వాదం చెలరేగింది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన హరిబాబు ఇంట్లో ఉన్న కత్తితో వైష్ణవిపై దాడి చేశాడు. తీవ్ర గాయాలతో కుప్పకూలిన వైష్ణవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈసమయంలో ఆమె గర్భిణిగా ఉండటం మరింత విషాదకరంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు హరిబాబును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.వైష్ణవి మృతితో ఆమె కుటుంబంలో విషాదం నెలకొంది. తమ కూతురిని కిరాతకంగా హత్య చేసిన హరిబాబుకు కఠిన శిక్ష విధించాలని, ఉరిశిక్ష అమలు చేయాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. వారి రోదనలు అక్కడున్న వారిని కలచివేశాయి.ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మహిళలపై పెరుగుతున్న హింసపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గ్రామంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

# 8 మంది విపక్ష ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేసిన కేంద్ర ప్రభుత్వం...



న్యూఢిల్లీ//మార్చి 17 (ఆకాంక్ష) : లోక్‌సభలో ఇటీవల సస్పెండ్ చేసిన 8 మంది విపక్ష ఎంపీలపై విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సభలో తీర్మానం ప్రవేశపెట్టగా, మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది.ఈ అంశంపై ముందుగా కాంగ్రెస్ చీఫ్ విప్ కే సురేశ్ స్పీకర్‌ను కలిసి ఎంపీలపైయి విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. అనుచితయ ప్రవర్తనకు సంబంధించి క్షమాపణలు చెబుతున్నట్లు సురేశ్ పేర్కొన్నారు.సభలో ట్రెజరీ బెంచ్‌లు కూడా హుందాగా వ్యవహరించాలని ధర్మేంద్ర యాదవ్ సూచించారు. సభా వ్యవహారాలు సజావుగా సాగేందుకు అవసరమైన పరిమితులను పాటించాల్సి ఉంటుందని మంత్రి రిజిజు స్పష్టం చేశారు. విపక్షాలకు కూడా సమాన అవకాశాలు కల్పించాలని సురేశ్ కోరారు.ఈ సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభ్యులను హెచ్చరించారు. సభలో ప్లకార్డులు ప్రదర్శించరాదని, అలాగే ద్వారా రూపొందించిన చిత్రాలను వినియోగించవద్దని ఆయన సూచించారు.తర్వాత సస్పెన్షన్ రద్దు తీర్మానం ఆమోదం పొందింది. సస్పెన్షన్ ఎత్తివేయబడిన ఎంపీలలో గుర్జీత్ సింగ్ ఔజ్లా, హిబ్బి ఈడెన్, సి కిరణ్ కుమార్ రెడ్డి, అమరిందర్ సింగ్ రాజా వారింగ్, మాణికం ఠాగూర్, ప్రశాంత్ పడోల్, డీన్ కురియకోస్, ఎస్. వెంకటేశన్ ఉన్నారు.సస్పెన్షన్ ఎత్తివేత అనంతరం ఈ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు.

# అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడి...

## పాక్ వైమానిక దాడిలో400 మంది మృతి....





న్యూఢిల్లీ//మార్చి 17 (ఆకాంక్ష) : అఫ్గానిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఆస్పత్రిపై పాక్ వైమానిక దాడికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దాడి అనంతరం ఆస్పత్రిలో భారీ పేలుడు సంభవించడంతో.. ఆకాశంలోని భారీగా మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందులో రికార్డయ్యాయి. మరో వీడియాలో భద్రతా సిబ్బంది టార్చ్‌లైట్ వెలుగులో శిథిలాల కింద నుంచి మృతదేహాలను వెలికి తీస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

పాక్ వైమానిక దాడిలో400 మంది మృతి...

కాబూల్‌లోని డ్రగ్స్ రిహాబిలేషన్‌కు సంబంధించిన ఆస్పత్రిపై సోమవారం రాత్రి 9 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) పాక్ వైమానిక దాడి జరిపిందని అఫ్గానిస్థాన్ డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హమ్దుల్లా ఫిత్రత్ తెలిపారు. ఈ దాడిలో ఆస్పత్రి భవనం చాలావరకు ధ్వంసమైందని పేర్కొన్నారు. దాడుల్లో 400 మంది వరకు మరణించారని.. సుమారు 250 మంది గాయపడ్డారని చెప్పారు. వైమానిక దాడులతో ఆస్పత్రి భవనంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని.. వాటిని అదుపులోకి తీసుకురావడానికి అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ దాడిలో మాదక ద్రవ్యాలకు బానిసలైన వారి చికిత్స కోసం ఉపయోగిస్తున్న పరికరాలు చాలా వరకు ధ్వంసమయ్యాయని అఫ్గాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి షరాఫత్ జమాన్ తెలిపారు. మృతుల్లో ఎక్కువగా రోగులే ఉన్నారని పేర్కొన్నారు. కాగా, పాక్ దాడిని అఫ్గానిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తీవ్రంగా ఖండించారు. ఇది అఫ్గాన్ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించే చర్యేనని అభివర్ణించారు.

ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేయలేదు.. ఖండించిన పాక్...

కాబూల్‌లోని ఆస్పత్రి లక్ష్యంగా దాడులు చేశారని అఫ్గానిస్థాన్ చేసిన ఆరోపణలను పాకిస్థాన్ తీవ్రంగా ఖండించింది. ఆస్పత్రి లక్ష్యంగా ఎటువంటి దాడులు జరపలేదని స్పష్టం చేసింది. తాలిబాన్ సైనిక స్థావరాలు, ఆయుధ గోదాములు, ఉగ్రవాద మద్దతు కేంద్రాలే లక్ష్యంగా కచ్చితమైన దాడి చేశామని పాకిస్థాన్ సమాచార మంత్రిత్వ శాఖ వెల్లడించింది. పౌరులకు, ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండానే జాగ్రత్త పడుతూనే దాడులు చేశామని స్పష్టం చేసింది.

# రోహిత్ రెడ్డి వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం..

## వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశం...

## గడువులోపు వివరణ సమర్పించకపోతే పార్టీ నియమావళి ప్రకారం వేటు తప్పదని హెచ్చరిక...




హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : పైలట్ రోహిత్ రెడ్డి వ్యవహారాన్ని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై వారం రోజుల్లోగా స్పష్టంగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు. షోకాజు నోటీసుకు గడువులోపు వివరణ సమర్పించకపోతే.. పార్టీ నియమావళి ప్రకారం వేటు వేస్తామని హెచ్చరించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ క్రమశిక్షణా వ్యవహారాల బాధ్యులు సోమ భరత్ కుమార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు.హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో జరిగిన ఒక సమావేశంలో హాజరైన సమయంలో, అక్కడ మాదక ద్రవ్యాలు వినిగియోంచారని వివిధ మీడియా నివేదికలు, ఇతర విశ్వసనీయ సమాచారం ద్వారా పార్టీ ఉన్నత నాయకత్వం దృష్టికి వచ్చిందని షోకాజ్ నోటీసుల్లో తెలిపారు. ఈ వార్తలు విస్తృతంగా మీడియాలో ప్రసారం కావడంతో పాటు పార్టీకి, ప్రజల్లో కూడా తీవ్ర ఆందోళనలు కలిగించాయని పేర్కొన్నారు..బీఆర్ఎస్ పార్టీ ఒక బాధ్యతాయుతమైన రాజకీయ సంస్థగా చట్టపరమైన నిబంధనలు, నైతిక విలువలు పాటించడంలో విశ్వాసం కలిగిందని నోటీసుల్లో పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా మాదకద్రవ్యాలు, మత్త పదార్థాల వినియోగం లేదా వాటితో ఏ విధమైన సంబంధం కలిగి ఉండటాన్ని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సంఘటనలో పైలర్ రోహిత్ రెడ్డి ప్రమేయం ఉందనే ఆరోపణలు పార్టీకి తీవ్రమైన అపకీర్తిని తెచ్చిపెట్టాయని అన్నారు. అలాగే పార్టీ ప్రతితష్ట, విశ్వసనీయతకు భంగం కలిగించే అవకాశాలు కల్పించాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశం మేరకు ఈ నోటీసులు అందిన తేదీ నుంచి 7 రోజుల్లోపు మీడియా ద్వారా వచ్చిన ఆరోపణలపై జవాబును స్పష్టంగా వివరిస్తూ సమగ్రంగా లిఖితపూర్వక వివరణ సమర్పించాల్సిందిగా నోటీసులు ద్వారా ఆదేశిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పార్టీ నాయకత్వం సమగ్రంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకునే వరకు పార్టీ కార్యక్రమాలు, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఉండాల్సిందిగా ఆదేశించారు.గడువు తేదీలోగా సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోతే పార్టీ రాజ్యాంగం, నియమావళి ప్రకారం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే మీపై తగిన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలి...

## ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి ఎందుకు చెప్పాలి...

## అసెంబ్లీలో నిలదీసిన కేటీఆర్



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) :పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం చేసిన ఫైల్ ఏమైందని అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ నిలదీశారు. కీలకమైన ఆ ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల విలువ జీరో చేసింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు జీరో వాల్యూ ఉందని అన్నారు. వంద రోజుల్లోనే గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అన్న మాట ఏమైందని అడిగారు. సీఎం తొలి సంతకం చేసిన ఫైల్‌కు జీరో వాల్యూ ఉందని విమర్శించారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని వ్యాఖ్యానించారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు.కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ముందు ఆశ కార్యకర్తల ధర్నా...





నాగర్‌కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆశ కార్యకర్తలు చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ప్రారంభమైన ఈ నిరసన కార్యక్రమం మంగళవారం మరింత ఉధృతమైంది. జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ఆశ కార్యకర్తలు కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆశ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని, గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తమకు గౌరవ వేతనం పెంపు, ఉద్యోగ భద్రత, సేవా నియమావళి అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు వంటి కీలక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నాకు పూనుకున్నామని ఆశ కార్యకర్తలు తెలిపారు.అయితే మంగళవారం కూడా పెద్ద సంఖ్యలో ఆశ కార్యకర్తలు కలెక్టరేట్ ఎదుట ధర్నా కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసన కార్యక్రమం తీవ్రతరమవుతుందని భావించిన పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి బలవంతంగా పోలీస్ వ్యాన్‌లలో ఎక్కించి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు తమపై అన్యాయంగా వ్యవహరించారని ఆశ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను వినకుండా అరెస్టులు చేయడం సరైంది కాదని వారు విమర్శించారు.ఈ సందర్భంగా ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తమ సమస్యలను పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఆశ కార్యకర్తల అరెస్టుల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.జిల్లాలోని పలు మండలాలకు చెందిన ఆశ కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు స్పష్టం చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆశ కార్యకర్తలు హెచ్చరించారు.

# సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో గాలి దుమారం

## పంటలు నేలకొరిగి రైతులకు భారీ నష్టం...



సిద్దిపేట//మార్చి 17 (ఆకాంక్ష) : సిద్దిపేట జిల్లా తొగుట మండలంలో సోమవారం రాత్రి వీచిన అకాల గాలి దుమారం కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతిని రైతులు నష్టపోయారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. వెంటనే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన రైతు మక్కల శ్రీనివాస్‌కు చెందిన మొక్కజొన్న పంటచేలను జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ గాలులు వీచడంతో చేతికొచ్చిన మొక్కజొన్న పంటలు పూర్తిగా నేలకు ఒరిగిపోయాయని, అలాగే మామిడి తోటల్లో కాయలు నేలరాలడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.ఇప్పటికే 15 రోజుల క్రితం కూడా గాలి దుమారం కారణంగా మొక్కజొన్న,పొద్దుతిరుగుడు పంటలకు భారీ నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. వరుసగా జరుగుతున్న ప్రకృతి విపత్తుల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం వారికి సరైన సహాయం అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయక పోవడంతో పాటు రైతు భరోసా కూడా అందించకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా కష్టాల్లో ఉన్నారని అన్నారు. తక్షణమే అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులకు సరైన పరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండారు స్వామి గౌడ్, పులిగారి శివయ్య, ఎర్రోల్ల చంద్రం, జహంగీర్, ఎంగలి నరేందర్, నర్సింహా రెడ్డి, సుతారి రాంబాబు, బెజ్జనమైన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెచ్చుమీరుతున్న రాజకీయ దాడులు...

పక్షపాత వైఖరిపై అవలంబిస్తున్న పోలీసులు...

డీజీపీ కి బిజెపి బృందం ఫిర్యాదు...



హైదరాబాద్ //మార్చి 17 (ఆకాంక్ష) : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని పార్టీ ప్రతినిధుల బృందం ఈరోజు తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా చండూరులో బిజెపి నాయకులపై జరిగిన హత్యాయత్నాన్ని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ దాడిలో బిజెపి నాయకులు, కార్యకర్తలకు తీవ్ర గాయాలైనప్పటికీ, పోలీసులు నిందితులకు అనుకూలంగా బలహీనమైన సెక్షన్లతో కేసు నమోదు చేయడాన్ని ఖండించారు. అలాగే వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలో బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిలో స్థానిక పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడంపై నిరసన వ్యక్తం చేశారు. బాధితులపైనే కేసులు పెట్టడం పోలీసుల పక్షపాతానికి నిదర్శనమని మండిపడ్డారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల ప్రచార సమయంలో బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడి పట్ల డీఎస్పీ అనాగరికంగా వ్యవహరించిన తీరును ఫిర్యాదులో పేర్కొన్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పనిచేస్తూ, ప్రతిపక్ష బిజెపి కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని డీజీపీ గారిని బిజెపి బృందం డిమాండ్ చేసింది. ఈ బృందంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జయశ్రీ, సీనియర్ నాయకులు మారుతీ కిరణ్ , రామకృష్ణ మరియు సీనియర్ న్యాయవాది ఆంథోనీ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడ్డిని పిసిసి అధ్యక్షుడిగా చేయాలి... కోమటిరెడ్డి



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : ఎప్పుడూ జనంలో ఉండే మాస్ లీడర్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. పిసిసి అధ్యక్షుడిగా జగ్గారెడ్డిని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో కోమటి రెడ్డి చిట్ చాట్ చేశారు. జగ్గారెడ్డి మరో పిజెఆర్.. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే ఆదుకుంటారని కొనియాడారు. జగ్గారెడ్డి పిసిసి చీఫ్ అయితే.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు 100 సీట్లు వస్తాయని తెలియజేశారు. హామ్ రోడ్ల టెండర్లు ఇంకా ఖరారు కాలేదని, కాంట్రాక్టర్లు రింగ్ అయ్యారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఎలా అంటారు? అని ప్రశ్నించారు. హరీష్ రావు రికార్డుగా మాట్లాడితే అన్నింటికీ జవాబు చెప్తానని, కమీషన్ల కోసమే కాళేశ్వరంలో నాసిరకమైన మోటార్లు ఉపయోగిస్తున్నారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు.

# బిఆర్ఎస్ పాలనలో మహిళల అభ్యున్నతిని గాలికి వదిలేశారు భట్టి



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : రాష్ట్రంలోని మహిళలను మహాలక్ష్మల్లా గౌరవిస్తామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వ హామీలు నెరవేర్చట్లేదని ఆరోపించడం సరికాదని అన్నారు. గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపే ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగిన సందర్భంగా భట్టి మాట్లాడారు. నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని, పేదల ఇళ్లకు రూ.5 లక్షల చొప్పున అందిస్తున్నామని తెలియజేశారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందనేది లెక్కలతో చెబుతామని, గతంలో పెండింగ్ పెట్టిన వడ్డీ లేని రుణాలను తాము క్లియర్ చేస్తున్నామని అన్నారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాల లక్ష్యాన్ని పూర్తి చేస్తామని, బిఆర్ఎస్ వాళ్లు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వడ్డీలేని రుణాలు ఇచ్చి తీరుతామని భట్టి పేర్కొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో

# బాలల హక్కులపై అవగాహన సదస్సు...



నాగర్ కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీల సూచనలతో బాలల కోసం అమలు చేస్తున్న చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ శ్రీరామ్ ఆర్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ప్రతి బాలబాలిక తప్పనిసరిగా పాఠశాలకు హాజరై చదువుకోవాలని సూచించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, ఫోన్‌లో వచ్చే సందేశాలు, వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం లేదా వాటికి తిరిగి స్పందించడం వంటి చర్యలను జాగ్రత్తగా తీసుకోవాలని చెప్పారు.అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని సాధించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు ఫోక్సో చట్టం కీలకంగా పనిచేస్తుందని వివరించారు. అమ్మాయిలకు ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు షీ టీమ్‌కు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదే విధంగా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సేవలను పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫాతిమా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలకపల్లి పీహెచ్‌సీని ఆకస్మికంగా

# తనిఖీ చేసిన కలెక్టర్ బాదావత్ సంతోష్...



నాగర్‌కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రుల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.ఈ నేపథ్యంలో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోకి చేరుకున్న వెంటనే డాక్టర్లు, వైద్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకునేందుకు హాజరు రిజిస్టర్‌ను కలెక్టర్ పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం లేకుండా సమయానికి హాజరై ప్రజలకు సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.తరువాత ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారు ఏ సమస్యలతో వచ్చారో, డాక్టర్లు వారికి ఎలా వైద్యం అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజూ ఎన్ని మంది అవుట్‌పేషెంట్లు (ఓపీ) వస్తున్నారో వివరాలు తెలుసుకుని వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. రోగుల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, వారికి నిర్వహించిన పరీక్షలు, అందించిన చికిత్స, ఇచ్చిన మందుల వివరాలు కూడా డిజిటల్ విధానంలో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. రోగుల సమాచారం పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ల్యాబొరేటరీ, మెడికల్ స్టోర్, లేబర్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలించారు. నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలు ఎలా ఉన్నాయో సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మెడికల్ స్టోర్‌లో మందులను క్రమపద్ధతిలో నిల్వ ఉంచాలని, అవసరమైన ర్యాకులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌ఓ) డాక్టర్ రవికుమార్‌కు ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఎప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవికుమార్, సంబంధిత వైద్యాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మజ్లిస్ నేతల "వందేమాతరం" ఉల్లంఘనపై చర్యలేవి..

ప్రశ్నించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్...

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన మజ్లిస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్...



హైదరాబాద్//మార్చి 17 (ఆకాంక్ష) : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలంగాణా రాష్ట్ర స్పెకర్ ను ప్రశ్నించారు.రాజ్యాంగబద్ద పదవిలో ఉన్నారనే విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయం ఆలపించేటప్పుడు తప్పనిసరిగా సభ్యులంతా లేచి నిలబడి గౌరవించాలనే సంగతి తెలియదా పవిత్రమైన అసెంబ్లీ వేదికగా మజ్లిస్ నేతలు వందేమాతరం గేయాన్ని అవమానిస్తే ప్రేక్షక పాత్ర వహించడమేంటి?రాజ్యాంగ పరిరక్షకులైన గవర్నర్, స్పీకర్, మండలి ఛైర్మన్ సాక్షిగా మజ్లిస్ నేతలు "వందేమాతరం" గేయాన్ని అవమానించినా మీకు పట్టదా?రాష్ట్రపతి, గవర్నర్ అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరం తప్పనిసరి చేస్తూ 2026లోనే కేంద్రం ఉత్తర్వులిచ్చిన విషయం మర్చిపోయారా?వందేమాతరం గేయ ఆలాపాన సమయంలో అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన మజ్లిస్ నేతలకు ఇంతవరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదు?కాంగ్రెస్ పార్టీకి మజ్లిస్ దోస్త్ కాబట్టి నోటీసులివ్వడానికి భయపడుతున్నారా?ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో స్పీకర్ గారు ఇచ్చిన తీర్పుతో శాసన వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సడలిందిస్పీకర్ సాక్షిగా నిండు సభలోనే మజ్లిస్ ఎమ్మెల్యేలు వందేమాతరం అవమానించినా చర్యలు తీసుకోవడం లేదంటే ఏమనుకోవాలి?సీఎం రేవంత్ రెడ్డి గారు...మజ్లిస్ నేతలు "వందేమాతరం"ను అవమానిస్తున్నప్పుడు మీతోసహా మంత్రులంతా సభలోనే ఉన్నారు కదా?సభ నియమ నిబంధనలను, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత మీకు లేదా?మీ నాయకుడు రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని రోజు చేతిలో పట్టుకుని తిరుగుతున్నారు కదా? కి అనుగుణంగా ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలనే సోయి మీ ప్రభుత్వానికి లేదా? రాష్ట్రంలో మొట్టమొదటి రాజ్యాంగ పరిరక్షుడైన గవర్నర్ గారి సమక్షంలోనే ఉల్లంఘన జరిగినా చర్యలు తీసుకోకపోతే ప్రజల్లోకి ఏ సందేశాలు పంపుతున్నారు?కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన మజ్లిస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలకు ఆదేశించండని విజ్ఞప్తి చేసారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి...

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు..





నాగర్ కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆశా కార్యకర్తల సమ్మె ఉద్రిక్తతలకు దారి తీసింది. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గత రెండు రోజులుగా నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ చర్యపై కార్మిక సంఘాల నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం ఉదయం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని గేట్లు మూసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రాత్రంతా అక్కడే బస చేస్తూ నిరసన తెలిపారు. ఈ సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులతో ఆశా కార్యకర్తలు, సిఐటియు నాయకుల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో పలువురు ఆశా కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అధికారంలోకి రాకముందు ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని ఆయన ఆరోపించారు. ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పారితోషకాలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా కనీస వేతనాలు ఇవ్వకుండా ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయకపోతే రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, శివవర్మ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్, డివైఎఫ్ఐ నాయకులు కురుమయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, ప్రధాన కార్యదర్శి కళావతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, చెన్నమ్మ, ఉపాధ్యక్షురాలు స్వప్న, శ్రీదేవి, శివలీల, లక్ష్మి, వరలక్ష్మి, శశికళ, నారమ్మ, కృష్ణవేణి, వెంకటమ్మ, అలివేల, భాగ్యమ్మ, సుకన్య, రాణి, అమీనా, శ్రీదేవి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివిన విషయాలను

# పశాంతంగా రాస్తే మంచి ఫలితాలు...

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...



నాగర్‌కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు పూర్తి స్థాయిలో సిద్ధమై ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. కష్టపడి చదివిన విషయాలను ప్రశాంతంగా, ఆసక్తితో రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. మంగళవారం తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పరీక్షా సన్నద్ధతపై వివరాలు తెలుసుకున్నారు. శనివారం నిర్వహించిన మొదటి తెలుగు పరీక్షను ఎలా రాశారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి పరీక్షకు మధ్య నాలుగు రోజుల సమయం ఉండటంతో ఆ సమయాన్ని వృథా చేయకుండా తదుపరి పరీక్షకు పూర్తిగా సిద్ధమవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పరీక్షల సమయంలో సమయపాలన చాలా ముఖ్యమని పేర్కొంటూ విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.ప్రశ్నపత్రంలో ముందుగా సులభమైన ప్రశ్నలకు సమాధానాలు రాయడం ద్వారా సమయం ఆదా చేసుకోవచ్చని చెప్పారు. అలాగే హాల్ టికెట్ నంబర్, ప్రశ్న నంబర్లను సరిగా నమోదు చేసి ఒకటికి రెండు సార్లు పరిశీలించుకోవాలని సూచించారు. ముఖ్యమైన అంశాలను అండర్‌లైన్ చేస్తూ సంక్షిప్తంగా సమాధానాలు రాయాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.గైడ్లపై ఆధారపడకుండా స్వయంగా అర్థం చేసుకున్న విషయాలను రాయడానికి ప్రయత్నించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఏ ప్రశ్నను వదలకుండా జాగ్రత్తగా సమాధానాలు రాయాలని, పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటివని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలను బాగా రాసి తమ తల్లిదండ్రులు, పాఠశాలలు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అదే విధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి అవసరమైన మార్గదర్శనం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తిలో జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట వివిధ మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించాలి...

సిపిఎం నాయకుడు గుంపల్లి అశోక్ డిమాండ్...



నాగర్‌కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : నాగర్‌కర్నూల్ జిల్లా లింగసానిపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కనీస వసతులు కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించిన ఆయన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కూలి డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనికి కూలి అందకపోవడంతో పండగ పూట కూడా పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని కూలీలు తమ బాధను వ్యక్తం చేశారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస కూలి రూ.307 చెల్లించాల్సి ఉన్నప్పటికీ అదనంగా చెల్లించాల్సిన ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు ఇవ్వడం లేదని విమర్శించారు.పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యం, టెంట్ ఏర్పాటు, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.అయితే అనేక చోట్ల ఈ మౌలిక సదుపాయాలు లేకుండా కూలీలతో పనులు చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు. వెంటనే బకాయి కూలి డబ్బులు చెల్లించడంతో పాటు పని ప్రదేశాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు శ్రీశైలం, మహేష్, వెంకటమ్మ, నాగేష్, రాములు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై పవన్ కుమార్‌కు

# కళాకారుల ఘన సన్మానం...



నాగర్ కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పవన్ కుమార్‌ను మంగళవారం స్థానిక రంగస్థల కళాకారులు ఘనంగా సన్మానించారు. పెంట్లవెల్లి మరియు కొల్లాపూర్ మండలాలకు చెందిన రంగస్థల కళాకారులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి శాలువాతో ఎస్సైను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ప్రాంతంలో కళలకు ఎప్పటికప్పుడు ప్రోత్సాహం లభించాలని, పోలీస్ శాఖ సహకారం కూడా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రాబోయే ఉగాది పండుగ సందర్భంగా మల్లేశ్వరం గ్రామంలో నిర్వహించనున్న పౌరాణిక నాటకం సత్య హరిశచంద్ర పూర్తి నాటక ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎస్సై పవన్ కుమార్‌ను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ నాట్య కళామండలి మల్లేశ్వరం వ్యవస్థాపక అధ్యక్షులు కారంగి ఈశ్వరయ్య, శృతిలయ కల్చరల్ అకాడమీ అధ్యక్షులు జేకే వెంకటేష్, సాహితి నాటక కళామండలి అధ్యక్షులు సాయిబాబా గౌడ్, కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వేణుమాధవ్ గౌడ్, నాగేశ్వరరావు, ధర్మారెడ్డి, గోపాల్, కేశవులు తదితర రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష...



గోదావరిఖనిటౌన్//మార్చి 17 (ఆకాంక్ష) : మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన నలుగురు వ్యక్తులను మంగళవారం కోర్టులో హాజరుపరిచారు.రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరచగా ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.6,000 చొప్పున జరిమానా విధించారు.ఇక ఒక వ్యక్తి రెండవసారి డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడటంతో కోర్టు అతనికి మూడు రోజుల జైలు శిక్ష విధించింది. అనంతరం ఆ వ్యక్తిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహన దారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

### రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి

# రూ.10 వేల ఆర్థిక సహాయం...



గోదావరిఖని/మార్చి 17 (ఆకాంక్ష) : ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గోదావరిఖని పట్టణంలోని విద్యానగర్‌కు చెందిన మర్రి ప్రశాంత్, శ్రావణ్ కుమారుడి కుటుంబానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దండే రవి ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన రూ.10 వేల నగదు సాయాన్ని అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా దండే రవి మాట్లాడుతూ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి ఇది తీవ్ర విషాదమని తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేసి అండగా నిలవాలని కోరారు. సమాజంలో మానవత్వం పెంపొందించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాటం శంకర్ గౌడ్, దండే యశ్వంత్ గౌడ్, దాసరి ఎల్లయ్య, పులి శేఖర్, దాసరి మొగిలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట ప్రీతం, కొప్పుల సుధీర్ కుమార్, ఎలుకపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం...

గోదావరిఖని//మార్చి 17 (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఈ నెల 19వ తేదీన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సింగరేణి సేవా సమితి ఆర్జీ1 ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన మాత రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించబడనుంది.గోదావరిఖని ఆర్‌సి ఓ ఏ క్లబ్ ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది. ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ విశ్వనాథ మహర్షి వైద్య సేవలు అందించనున్నారు.ఈ శిబిరంలో చర్మవ్యాధులు, మోకాళ్ల నొప్పులు, గుండె దడ, బీపీ, షుగర్, థైరాయిడ్ సమస్యలు, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, ఆస్తమా తదితర వ్యాధులతో పాటు మహిళలకు సంబంధించిన అనేక ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్య సలహాలు ఇవ్వనున్నారు. వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయని, అవసరమైన మందులకు మాత్రమే నామమాత్రపు చార్జీలు తీసుకోబడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలు మరియు పారిశ్రామిక ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. మరిన్ని వివరాల కోసం డాక్టర్ విశ్వనాథ మహర్షిని 9849574706 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## త్వరలోనే నందిమేడారం నూతన ఆసుపత్రి ప్రారంభం...



పెద్దపల్లిటౌన్//మార్చి 17 (ఆకాంక్ష) : నందిమేడారం ప్రాంత ప్రజల దశాబ్దాల కల త్వరలోనే నెరవేరబోతోంది. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నందిమేడారం లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ నందిమేడారం ఆసుపత్రిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఆసుపత్రి భవనం నిర్మాణం, వైద్య విభాగాల ఏర్పాట్లు, రోగులకు అందుబాటులో ఉండే సదుపాయాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ప్రభుత్వం నుంచి ఆసుపత్రికి అందిన అత్యాధునిక వైద్య పరికరాలను కూడా ఆయన పరిశీలించారు. పరికరాల వినియోగం, నిర్వహణపై సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా పనిచేయాలని సూచించారు. ఈ పరికరాల ద్వారా స్థానిక ప్రజలకు సమర్థవంతమైన వైద్య చికిత్స అందించవచ్చని ఆయన పేర్కొన్నారు.నందిమేడారం మరియు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ ఆసుపత్రి ప్రారంభం వల్ల ప్రాంత ప్రజలు చిన్న చిన్న చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని చెప్పారు.ఆసుపత్రి ప్రారంభానికి సంబంధించిన తుది దశ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన పనులు, పరికరాల ఏర్పాటు, ఇతర సదుపాయాలు పూర్తి చేసి అత్యంత త్వరలోనే ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ వెల్లడించారు.

### విద్యుత్ కార్మికుల సమస్యలు

# పరిష్కరించకుంటే ఏప్రిల్ 8 నుంచి సమ్మె...



పెద్దపల్లి//మార్చి 17 (ఆకాంక్ష) : విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకుంటే ఏప్రిల్ 8వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్‌ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ టివిఏఇజెఎసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ తూళ్ళ నాగరాజు హెచ్చరించారు. విద్యుత్ రంగంలో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్టిసన్, అన్ మ్యాన్డ్, పీస్ రేటు కార్మికుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు విద్యుత్ సంస్థలైన తెలంగాణ జెన్ కో, ట్రాన్స్‌కో, ఎస్పీడిసిఎల్, ఎన్పీడిసిఎల్ సంస్థల చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లకు సమ్మె నోటీసును అందజేసినట్లు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా సంస్థల్లో సేవలందిస్తున్న కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. కార్మికులకు సరైన గుర్తింపు, ఉద్యోగ భద్రత, వేతనాలు వంటి అంశాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని దశలవారీగా చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 26 మరియు 30 తేదీల్లో సంబంధిత డివిజన్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఏప్రిల్ 7న 'ఛలో వరంగల్' పేరిట ఎన్పీడిసిఎల్ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోతే ఏప్రిల్ 8న ఉదయం 9 గంటల నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టివిఏఇజెఎసి నాయకులు కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుంటేనే సమ్మె నిర్ణయాన్ని పునరాలోచిస్తామని తెలిపారు.

### మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో

# విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...



మంథని//మార్చి 17 (ఆకాంక్ష) : మంథని పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉన్నత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని,విద్య యొక్క ప్రాముఖ్యత, ప్రభుత్వ స్కాలర్షిప్స్, కెరీర్ గైడెన్స్, టోల్ ఫ్రీ నెంబర్లు - 1098,181,14567,155326, పర్సనల్ హైజీన్ మొదలగు అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జయకిషన్ ఓజా, సి. హెచ్. పరిశయ్య, లక్ష్మీ నారాయణ, మానస, ఫర్జానా, రజిత, కృష్ణ, సతీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించక పోతే సమ్మెకు పిలుపు... ఏఐటీయూసీ హెచ్చరిక..





గోదావరిఖని//మార్చి 17 (ఆకాంక్ష) : సింగరేణి సంస్థలో పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఏప్రిల్ నెలలో సమ్మెకు పిలుపునివ్వాల్సి వస్తుందని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పరిధిలోని సింగరేణి ఆర్జీ1 ఏరియాలో గనులు, డిపార్ట్మెంట్లు, ఓసీపీ5 ప్రాంతాలలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచ్ సహాయక కార్యదర్శి రంగు శ్రీను మాట్లాడుతూ సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన సుమారు రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధి కోసం కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు.ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలని, కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని వారు కోరారు. అలాగే పెర్క్‌పై విధిస్తున్న ఇన్‌కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యం భారం భరించాలని తెలిపారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, డిస్మిస్ చేసిన కార్మికులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్ట్రక్చర్ మీటింగ్‌లలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని, సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యాన్ని అరికట్టాలని నాయకులు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 18 నుంచి 30 వరకు "సేవ్ సింగరేణి" పేరుతో గోలేటి నుంచి కొత్తగూడెం వరకు పోరుజాత నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పోరుజాతలో భాగంగా ఈ నెల 22న గోదావరిఖనికి చేరుకుని గోదావరి బ్రిడ్జి నుంచి చౌరస్తా వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మిక వర్గాన్ని వారు కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం మరియు యాజమాన్యం నిర్లక్ష్యం కొనసాగితే ఏప్రిల్ నెలలో సమ్మెకు పిలుపునివ్వడం తప్పదని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ1 బ్రాంచ్ కార్యాలయ ప్రతినిధులతో పాటు ఫిట్ కార్యదర్శులు సంకె అశోక్, మాదన మహేష్, సిద్ధమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, ఎస్. వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, చెప్యాల భాస్కర్, దాసరి అనిల్, కె. విజయలక్ష్మి, దొంత సాయన్న, ఎం. చక్రపాణి, ఎం.ఎ. గౌస్, కలవేణి రాజేష్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, పొన్నం రంజిత్, అజీం, బలుసు రవి, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకటస్వామి, వేముల అశోక్, ఎం. సత్యనారాయణ, చంద తిరుపతి, బిట్టి వెంకటేశ్వర్లు, అటికేటి రాజు, బొల్లి శ్రీనివాస్, ఏవీఎస్ ప్రకాశ్, దోరగండ్ల మల్లయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం...

### ముచ్చెర్ల జనార్దన్ రెడ్డి...



జడ్చర్ల//మార్చి 17 (ఆకాంక్ష) : గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చెర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో చిల్వేర్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ సహకారంతో మంజూరైన ఈ సీసీ రోడ్డు పనులకు ముచ్చెర్ల జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ రహదారులు, తాగునీరు, విద్యుత్, గృహ నిర్మాణం వంటి రంగాల్లో విస్తృతంగా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూరుతోందన్నారు.భవిష్యత్తులో తెలంగాణలో కూడా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరిగేలా బీజేపీ కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలంటే రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్, శేఖర్, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు, చిల్వేర్ గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు రామ్మోహన్, ప్రేమ్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భార్గవ్ కుటుంబానికి సీతారామ సేవా సమితి అండ...



గోదావరిఖని టౌన్ //మార్చి 17 (ఆకాంక్ష) : గోదావరిఖని జీఎం కాలనీకి చెందిన సింగరేణి యువ కార్మికుడు భార్గవ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.ఇప్పటికే భర్త, పెద్ద కుమారుడిని కోల్పోయిన తల్లి,ఇప్పుడు మిగిలిన ఒక్క కొడుకు కూడా చనిపోవడంతో గుండెలవిసేలా విలపిస్తోంది.ఈ విషాద ఘటన స్థానికులను కదిలించింది.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.భార్గవ్ తల్లిని ఓదార్చి,ఆమెకు బియ్యంతో పాటు నెలసరి నిత్యావసర సరుకులు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ... సమితి సభ్యులు ప్రతి నెలా కొంత మొత్తం జమ చేసి అవసరమైన వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి తోడ్పడుతున్న ప్రతి సభ్యుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అట్లూరి శశికళ,కంది సుజాత, గాదం సరితలక్ష్మి,ఇమ్మడి శారద,కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్‌లోనే ఎంఎంసీ కార్యాలయం నిర్మాణం...



ఉప్పల్//మార్చి 17 (ఆకాంక్ష) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన కార్యాలయాన్ని ఉప్పల్ ప్రాంతంలోని భగాయత్ వద్ద మూసీ నది ఒడ్డున నిర్మించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జీలు వెల్లడించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కాంగ్రెస్ నేతలు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జి మధుయాష్కీ గౌడ్, మేడ్చల్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్‌లో సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.98 కోట్ల వ్యయంతో ఆధునిక సదుపాయాలతో ఎంఎంసీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యాలయం ఆధునిక హంగులతో నిర్మితమై భవిష్యత్తులో చరిత్రలో నిలిచిపోయే విధంగా రూపుదిద్దుకోనుందని పేర్కొన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, ఎల్బీనగర్, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉప్పల్ ప్రాంతాన్ని కార్యాలయ నిర్మాణానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. అందరికీ సులభంగా చేరుకునేలా ఉండటంతో ఈ ప్రాంతాన్ని తగిన స్థలంగా నిర్ణయించినట్లు చెప్పారు.ఉప్పల్‌లోనే ఎంఎంసీ కార్యాలయం నిర్మాణానికి అంగీకరించి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రాంతీయ ప్రజలకు మున్సిపల్ సేవలు



మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, ధన్‌పాల్, పవని రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. వారు భగాయత్ ప్రాంతంలోని ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు సంబంధిత శాఖల అధికారులు స్థలాన్ని పరిశీలించి ఉప్పల్ భగాయత్‌ను ఎంపిక చేసినట్లు నేతలు తెలిపారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.ం

# ఉప్పల్‌లో పగిడి సాయికృష్ణకు కీలక బాధ్యత...

### హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీగా నియామకం..




ఉప్పల్//మార్చి 17 (ఆకాంక్ష) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మానవ హక్కుల పరిరక్షణ కోసం కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీగా పగిడి సాయికృష్ణను నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హబ్సిగూడలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ నియామక పత్రాన్ని పగిడి సాయికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంస్థ ప్రతినిధులు, సభ్యులు హాజరై ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీగా నియమితులైన పగిడి సాయికృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సంస్థ చైర్మన్ మాధవ్‌కు, అలాగే తన నియామకానికి కృషి చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండకు కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని, హక్కులు భంగం చెందిన ప్రతి సందర్భంలో బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా నిరంతరం పోరాడతానని అన్నారు.సంస్థ అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా, సమాజంలో ఎక్కడైనా మానవ హక్కులు ఉల్లంఘనకు గురైతే హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున గట్టిగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ బాధ్యత తనపై మరింత బాధ్యతను పెంచినట్టుగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు, స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన సౌత్ ఇండియా జాయింట్ సెక్రటరీ పగిడి సాయికృష్ణను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకోవాలి...

### వ్యవసాయ శాఖ ఏడిఏ అంజని మిశ్రా...




మంథని రూరల్//మార్చి 17 (ఆకాంక్ష) : మంథని మండలం సురయ్య పల్లి గ్రామంలో రైతు వేదికలో చీవీచీఖీ (నాచురల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్ ) పథకంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నాచురల్ ఫామింగ్ చేస్తున్న రైతులకు సాయిల్ హెల్త్ కార్డ్స్ ,ఫామింగ్ కిట్స్ ని వ్యవసాయ శాఖ ఏడిఏ అంజని మిశ్రా రైతులకు పంపిణీ చేశారు. వ్యవసాయంలో అత్యధిక మోతాదులో రసాయనాల వినియోగం జరుగుతుందని, వీలైనంత మేరకు సహజ సిద్ధంగా లభించే ఎరువులనే రైతులు ప్రభుత్వం రైతులకు అందించే పథకాలను సద్వినియోపరుచుకోవాలని మంథని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అంజనీ మిశ్రా అన్నారు వినియోగించాలని సూచించారు. అనంతరం మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్నతో కలిసి మంథని, సూరయ్య పల్లి, కాకర్ల పల్లి, లక్కేపూర్ గ్రామాల రైతులకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంథని మండల వ్యవసాయ అధికారి డాక్టర్ దాసరి నవ్య , మండల వ్యవసాయ విస్తరణ అధికారులు , వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించే రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన ఏఎన్ఎం నిరంజనమ్మకు కలెక్టర్ సత్కారం...



నాగర్ కర్నూల్//మార్చి 17 (ఆకాంక్ష) : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన ఏఎన్ఎం నిరంజనమ్మను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఘనంగా సన్మానించారు. ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా గౌరవాన్ని పెంచినందుకు ఆమెను అభినందించారు.తెలకపల్లి మండలం బొప్పపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆలేరు ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న నిరంజనమ్మ మండల స్థాయి నుంచి అంచెలంచెలుగా జరిగిన పరుగు పందెల్లో విజేతగా నిలుస్తూ రాష్ట్ర స్థాయికి చేరుకున్నారు. ఈ నెల 15వ తేదీన హనుమకొండ జిల్లాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన మూడవ రిలే కార్నివాల్ అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో ప్రథమ స్థానాన్ని సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆమెను శాలువాతో సత్కరించి బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వైద్య సేవలతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు జరిగే పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి కుమార్ నాయక్, ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సురేష్ బాబు, తెలకపల్లి గ్రామ సర్పంచ్ శేఖర్, బొప్పపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని నిరంజనమ్మను అభినందించారు. ఆమె సాధించిన విజయం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని వారు తెలిపారు.